RNI No : APTEL/2016/66417

సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి

# పవర్ ఆఫ్ ఆర్‌టీఐ

తెలుగు మాస పత్రిక

సమాచార హక్కు చట్టం 2005

RTI is Every Citizen Right


VOLUME: 10 ISSUE : 05 JUNE-2025 RS.10/- PAGES :64

R T I MONTHLY MAGAZINE

# OPERATION SINDOOR




ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం మరియు వైమానిక దళ అధికారులు చరిత్ర సృష్టించారు




# SR 24

NEWS

RNI NO: APTEL/2016/66417

# POWER OF RTI

# పవర్ ఆఫ్ ఆర్.టీ.ఐ

## Telugu Monthly Magazine

VOLUME:10 ISSUE:05 JUNE-2025 RS.10/- PAGES: 64

EDITOR & PUBLISHER

**PATNALA SAIKUMAR**

---------------------------------------

CHIEF EDITOR

**KOMMOJU RAMESH**

ANDHRAPRADESH & TELANGNA

RIGHT TO INFORMATION

Printed, Published and Owned By **PATNALA SAIKUMAR**, Plot No: 204, Mahaveer Enclave, Mahaveer Vasavi Apartment's, Vasavi Nagar, GUNTUR - 522001. Printed at: TEJA CARDS & STATIONERY (Printing & stationery suppliers) D.No:78-1-26, Thunuguntla vari Street, Lalapet, GUNTUR - 522001. GUNTUR Dist, AP.

Email:powerofrti2015@gmail.com, Cell No: 80085 66613.

RNI No : APTEL/2016/66417

సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి

పవర్ ఆఫ్ ఆర్టీఐ

తెలుగు మాస పత్రిక సమాచార హక్కు చట్టం 2005

RTI is Every Citizen Right

Volume:10 June - 2025 Issue:5

ఎడిటర్ పబ్లిషర్
**పి. సాయికుమార్, సెల్: 8008566613**

చీఫ్ ఎడిటర్, (ఆంధ్రప్రదేశ్,తెలంగాణ)
**కొమ్మోజు రమేష్, సెల్: 9030387776**

సబ్ ఎడిటర్ : **పి. కవిత**

లీగల్ అడ్వైసర్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)
**కె. కిషోర్**

అసోసియేట్ ఎడిటర్
**కె. రాజ్యలక్ష్మి (ఉత్తరాంధ్ర)**

అసోసియేట్ ఎడిటర్
**ఏం. సతీష్ చౌదరి(కోస్తాంధ్ర)**

రీజనల్ కరస్పాండెంట్,
పవర్ ఆఫ్ ఆర్టీఐ సలహాదారు,
**కె.వసంత కుమార్ (శ్రీకాకుళం)**

కరస్పాండెంట్, లీగల్
**వై. శ్రీకృష్ణ, గుంటూరు**

# సమాజం మీద ప్రేమతో ప్రశ్నించండి, ప్రభుత్వం మీద కోపంతో కాదు

నేను ఎందుకీ మాట చెప్పానో మీకు కాస్త వివరిస్తా ఎవరు బాధ పడకండి. మనం ఒక సమాజంలో ఉన్నపుడు తప్పులు జరుగుతున్నపుడు లేదా పొర పాట్లు జరుగుతున్నపుడు ప్రభుత్వం మీద గుడ్డి నమ్మ కంతో ప్రశ్నించకుండా ఉంటె చాల తప్పు చేస్తున్నట్లు. మన భవిష్యతుకి మనమే తూట్లు పొడుచుకున్నట్లే. కానీ అదే మనం సందర్భం వచ్చింది అని దొరికింది కదా అవకాశం అని ఒక పార్టీ అధినాయకుడి మెప్పు కోసమో లేదా ఒక మతం ప్రజల సానుభూతి కోసమో తప్పులు దొర్లినపుడు ఏకేద్దాం అని ముందుకొచ్చే కుహనా సమాజ ప్రేమ మనకు నిష్ప్రయోజనం. ప్రజా స్వామ్యంలో గుడ్డి నమ్మకం, సందర్భనుసారంగా స్పందించే వారి వలన మరియు ఎవరిదో మెప్పు సానుభూతి పొందడానికి ప్రశ్నించే వారి మూలంగా ఎటువంటి ప్రయోజనం మన సమాజానికి ఉండదు. మనం అనుకునే లేదా కోరుకునేటువంటి సుందర సమాజం నిర్మించలేము. ఎందుకంటే వీరు అవకాశ వాద రాజకీయాలు చేస్తుంటారు. వీరి స్పందనలో చిత్తశుద్ధి లోపిస్తుంది. సమాజ హిత కాంక్ష కరువ డుతుంది. దొరికింది అవకాశం మన మతంలో ఉన్న మంచిని లేదా మా గ్రంథంలో ఉన్న నీతిని వీడియో లు చేసేద్దాం లైక్ లకు లేదా షేర్లకు ప్రచార యావకి ముహూర్తం పెడతారు. ఒకవేళ నీ మతం నీ గ్రంథం చెబితే నీవు నిత్యం ఆ చెడు పై ఎందుకు పోరాడ లేదు? కనీసం అది ప్రజలకు దూరం చేయడానికి ఎందుకు అవగాహనా కల్పించలేదు? ఎందుకంటే అప్పుడు దాని వలన నీకు నీ పార్టీకి లేదా నీ పోస్టుకి పెద్దగా ప్రచరం దొరకదు కాబట్టి. అదే నీలో సమాజ సంస్కరణ అనేది నీ జీవితంలో ఒక భాగం అయిపోయి ఉన్నట్లయితే...! నీకు సందర్భంతో పని లేదు, నువ్వొక దిక్సూచిగా పొంచి ఉన్న ప్రమాదానికి హెచ్చరిక చేసే జనోద్ధారకుడిగా ప్రజలకు పరిచయం అవుతావు. ఒకసారి నీ మాట నమ్ముకున్న ప్రమాదం వచ్చినపుడు నిన్ను తప్పకుండ తలుస్తారు, రెండవ సారి నీ హెచ్చరికకు బలాన్ని చేకూరుస్తారు. అలా నీ మాటకు గౌరవం నీ మతానికో పార్టీకో అభిమానం చూపుతారు. ఇటువంటి నిర్మాణాత్మ కమైన విమర్శలు ప్రశ్నలు వేస్తె నీతో చాలమంది కలిసి వస్తారు. అప్పుడు నువ్వు కోరే సమాజం నీ ముందు ఉంటూంది. నిజాయితీగా నీ ఉద్యమాన్ని సమాజం కోసం చేస్తున్నావని ప్రజలు నిన్ను కూడా గుర్తిస్తారు.

✍పవర్ ఆఫ్ ఆర్టీఐ.సాయికుమార్

# విషయ సూచిక


| | |
|---|---|
| పవర్ ఆఫ్ ఆర్టిఐ సాయికుమార్ కి మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డు | 6 |
| సమాచార హక్కు చట్టం 2005 | 7 |
| భారత్ పార్క్ ఉద్రిక్తతలు ఏపీ సర్కార్ చర్యలు | 18 |
| ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డ్ సేవలు వాట్సాప్ లో | 19 |
| వాట్సాప్ లోనే వినియోగదారులు కమిషన్కు ఫిర్యాదు చేయొచ్చు ఏసీబీ దాడులు | 20 |
| విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే 15 లక్షలు జరిమానా | 21 |
| పిఠాపురంలో అనాధలకు పూర్తి జీతాన్ని విరాళంగా ఇచ్చిన పవన్ కళ్యాణ్ | 23 |
| భారత్ 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రమాణం | 24 |
| ఏపీకి రానున్న మరొక కీలక ప్రాజెక్ట్, | 25 |
| యుపిఎస్సి ఛైర్మన్గా రక్షణ శాఖ మాజీ  కార్యదర్శి అజయ్ కుమార్ | 25 |
| ఏసీబీకి చిక్కిన గ్రామ రెవెన్యూ కార్యదర్శి | 25 |
| లోకేష్ గారు  స్కాలర్షిప్లు పాత బకాయిలు  మంజూరు చేయండి | 26 |
| భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం 2006 | 29 |
| ఏ.ఐ టెక్నాలజీతో మీలోఫర్ ఆసుపత్రిలో సూదితో పొడవకుండానే రక్త పరీక్ష | 31 |
| భారత ఆర్మీకి ఐదు నెలల జీతం విరాళంగా ప్రకటించిన టిడిపి మహిళా ఎమ్మెల్యే | 31 |
| ఏపీలో గర్భిణీ స్త్రీలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు | 32 |
| తిరుపతిలో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్ | 32 |
| ఆర్టిఐ కార్యకర్త అంజలికి అంతర్జాతీయ గుర్తింపు | 33 |
| కొమ్మోజు రమేష్ కు మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జయం సింగ్ అవార్డు | 34 |
| ప్రతి భారతీయుడు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి | 35 |
| అనకాపల్లిలో చిన్నారి రోహిత కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులు | 37 |
| కాకినాడ జిల్లా వార్తలు | 38 |
| ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం మొబైల్ నెంబర్లు ఈమెయిలు | 39 |
| యుగాంతని కౌంట్ డౌన్ స్టార్ట్ హెచ్చరించిన శాస్త్రవేత్తలు | 40 |
| అనకాపల్లిలో ప్లాన్  లేకుండా పార్కు స్థలంలో జెసి బంగ్లా   ఆర్భాటంగా గృహప్రవేశం | 41 |
| మాత శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ | 43 |
| సింహాచలం ప్రధాన అర్చకుడు మృతి | 44 |
| ఏపీలో వందే భారత్ డిపో రెడీ | 45 |
| ఏపీ మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ రాయపాటి ఆకస్మిక తనిఖీలు | 46 |
| గుంటూరు సంగం డైరీ ను సందర్శించిన కెన్యా దేశ గవర్నర్ | 47 |
| నకిలీ పత్రాలు సమర్పించిన 15 మంది న్యాయవాదులను బార్ కౌన్సిల్ నుండి తొలగింపు | 48 |
| శానిటేషన్ పై అశ్రద్ధ వహిస్తే సహించం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ | 49 |
| ఆర్టిఐ చట్టం ఇవ్వమంటుంది గోప్యత చట్టం వద్దంటుంది | 50 |
| సమాచార హక్కు చట్టం సెక్షన్ 6 దరఖాస్తు ఫారం | 54 |
| సమాచార హక్కు చట్టం సెక్షన్ 19(1) దరఖాస్తు ఫారం | 55 |
| సమాచార హక్కు చట్టం సెక్షన్ 19(3) దరఖాస్తు ఫారం | 56 |
| సమాచార హక్కు చట్టం సెక్షన్  6(1) దరఖాస్తు పై అధికారులు చేపట్టిన రోజువారి చర్యలు | 57 |
| సమాచార హక్కు చట్టం రికార్డులు తనిఖీ / పరిశీలన కొరకు దరఖాస్తు ఫారం | 58 |
| సమాచార హక్కు చట్టం ఫిర్యాదు / వినతిపత్రంపై తీసుకున్న చర్యలు | 59 |
| పిల్లల ప్రపంచం (వేమన పద్యాలు సుమతి పద్యాలు) | 60 |
| పిల్లలు ప్రపంచం (ఛాయాచిత్రాలు మెదడుకు మేత ) | 61 |
| అబద్ధం చెప్పకూడదు! నీతి కథ | 62 |

# పవర్ ఆఫ్ ఆర్టీఐ సాయికుమార్ కు మాజీ రాష్ట్రపతి బ్రహ్మశ్రీ "జ్ఞాని జైల్ సింగ్ అవార్డు



మాజీ రాష్ట్రపతి బ్రహ్మశ్రీ "జ్ఞాని జైల్ సింగ్ స్మారక పురస్కారం"ను గుంటూరు కు చెందిన జర్నలిస్ట్ & ఎడిటర్ & పబ్లిషర్ పట్నాల సాయికుమార్ కు ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ నందు తేది 11 మే 2025 న అందుకున్నారు. వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే మరియు ఏపీజెయు 5 వసంతాల వార్షికోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) మరియు శ్రీ గోసంరక్షణ సమితి, వినోద్ ఫౌండేషన్, ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ వివిధ స్వచ్ఛంద సంస్థలు సంయుక్త నిర్వహణలో భారతదేశంలో మొదటిసారిగా జాతీయస్థాయి పురస్కారాల బహుకరణ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎం.డి షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని సీనియర్ జర్నలిస్ట్ గా . విధులు నిర్వహిస్తూ పవర్ ఆఫ్ ఆర్టీఐ మాసపత్రికను నిర్వహిస్తు. సామాజిక సేవా కార్యక్రమాలలో సేవలు అందిస్తున్నందుకు పవర్ ఆఫ్ ఆర్టీఐ సాయికుమార్ను జ్ఞాని జైల్ సింగ్ అవార్డు అందజేసి సత్కరించారు



ఈ అవార్డు, గౌరవ సత్కారం నూతన ఉత్సా హాన్ని నింపింది. మరింత బాధ్యత పెరిగింది. భవిష్యత్తు కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నాను. శుభాకాంక్షలు తెలియజేసిన శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు.

**మీ పవర్ ఆఫ్ ఆర్టీఐ సాయికుమార్**

# సమాచార హక్కు చట్టం - 2005

**సమాచార హక్కు చట్టం - 2005**
**2005 మే 11న లోక్ సభ ఆమోదించిన రీతిలో**

ప్రతి అధికారయంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కోసం, అధికార యంత్రాంగాల అదుపులో ఉన్న' సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకూ, పౌరులకున్న సమాచార హక్కును చట్టబద్ధం చేయడం కోసం, కేంద్రసమాచార కమిషన్ను నెలకొల్పడం కోసం సంబంధిత ఇతర అంశాల కోసం ఉద్దేశించినది ఈ చట్టం-భారత రాజ్యాంగం గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పింది. ప్రజాస్వామ్యం సవ్యంగా పనిచేయాలన్నా అవినీతిని అరికట్టాలన్నా ప్రభుత్వాలూ, వాటి అంగాలూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నా ప్రజాస్వామ్యంలోని పౌరులకు విషయ పరిజ్ఞానం ఉండడం, సమాచారంలో పారదర్శకత చాలా ముఖ్యం. అయితే సమాచారాన్ని బహిర్గతం చేయడం అన్నది ఆచరణ దగ్గరకు వచ్చేసరికి ప్రభుత్వ కార్యక్రమాల సమర్థత పరిమిత ద్రవ్యవనరుల సమర్ధ వినియోగం, సున్నిత సమాచారం గోప్యతను కాపాడడం వంటి ప్రజాప్రయోజనాలకు విరుద్ధంగా మారే అవకాశం ఉంది. అందువల్ల సమాచార హక్కు అన్న ప్రజాస్వామ్య ఆశయానికి పెద్దపీట వేసే క్రమంలో ఈ వైరుధ్యాలను తొలగించాల్సిన అవసరం ఉంది. కాబట్టి, పౌరులు కోరే సమాచారాన్ని వారికి అందించే విధానం రూపొందించాల్సి ఉంది.

ఈ కింద రూపొందించిన విధానానికి భారత రిపబ్లిక్ 58వ సంవత్సరంలో పార్లమెంట్ చట్ట రూపం ఇచ్చింది.

## <u>ఛాప్టర్ I</u>

**ప్రాథమిక అంశాలు**

1. (1) ఈ చట్టాన్ని సమాచార హక్కు చట్టం 2005 గా వ్యవహరించవచ్చు.

(2) జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం మినహా దేశమంతటికీ ఈ చట్టం వర్తిస్తుంది.

(3) సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ (1), సెక్షన్ 5 లోని సబ్ సెక్షన్ (1), (2) 755 12. 13. 15. 16. 24. 27. 28 అమలులోకి వస్తాయి. చట్టంలోని ఇతర నిబంధనలు దీనికి చట్టరూపం వచ్చిన 120వ రోజున అమలులోకి వస్తాయి.

**2. ఈ చట్టంలో, సందర్భానుసారం ఏమయినా మార్పులు ఉంటే తప్ప,**

(ఎ) సముచిత ప్రభుత్వం" అనగా (1) కేంద్రప్రభుత్వం గానీ, కేంద్రపాలిత ప్రభుత్వాలు స్థాపించిన నెలకొల్సిన లేక వాటి నియంత్రణలో ఉన్న లేక ప్రత్యక్ష్యంగానో, పరోక్షంగానో ఆ ప్రభుత్వాల నుండి గణనీయంగా నిధులు అందుతున్న అధికార యంత్రాంగాలు, కేంద్ర ప్రభుత్వం (ii) పైన చెప్పిన విధంగా రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన అధికార యంత్రాంగాలు, రాష్ట్రప్రభుత్వం.

(బి) 'కేంద్ర సమాచార కమిషన్" అనగా సెక్షన్ 12లోని సబ్ సెక్షన్

(1) కింద ఏర్పాటయ్యే కేంద్ర సమాచార కమిషన్.

(సి) కేంద్ర పౌర సమాచార అధికారి అనగా సెక్షన్ 5 లోని సబ్సెక్షన్ (1) కింద నియమితులయ్యే కేంద్ర పౌర సమాచార అధికారి. అదే సెక్షన్ లోని సబ్ సెక్షన్ (2) కింద నియమితులయ్యే కేంద్ర సహాయ సమాచార అధికారి కూడా ఈ కోవకే చెండుతారు.

(డి) "ప్రధాన సమాచార కమీషనర్" "సమాచార కమీషనర్" అనగా సెక్షన్ 12లోని సబ్ సెక్షన్ (3) కింద నియమితులయ్యే ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్.

(ఇ) సమర్ధాధికారి' అనగా

(i) లోక్ సభ రాష్ట్ర శాసనసభ, కేంద్ర పాలిత ప్రాంత శాసనసభలకు సంబంధించిన స్పీకర్ రాజ్యసభ రాష్ట్ర విధాన మండలులకు సంబంధించి చైర్మన్

(ii) సుప్రీంకోర్టుకు సంబంధించి భారత ప్రధాన న్యాయమూర్తి'

(iii) హైకోర్టు కు సంబంధించి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,

( (iv) రాజ్యాంగం ప్రకారం, రాజ్యాంగం కింద ఏర్పాటయిన ఇతర యంత్రాంగాలకు సంబంధించి రాష్ట్రపతి లేక గవర్నర్

(v) రాజ్యాంగంలోని ఆర్టికల్ 239 కింద నియమితులైన అడ్మినిస్టేటర్

(ఎఫ్) "సమాచారం" అనగా రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ మెయిళ్ళు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు ఉత్తర్వులు, బాగ్ బుక్స్, కాంట్రాక్టులు, నివేదికలు, పేపర్లు, శాంపిళ్లు, మోడళ్ళు డేటా సహా ఎలక్ట్రానిక్ రూపంతో పాటు ఏ రూపంలో నయినా ఉన్న సమాచారం. అమలులో ఉన్న మరో చట్ట ప్రకార మయినా ప్రభుత్వ యంత్రాంగం

సంపాదించదగిన ఏ ప్రైవేటు సంస్థకు సంబంధించిన సమాచారమయినా ఈ చట్టం ప్రకారం సమాచారమే.

(జి) "నిర్ణీత" అనగా ఈ చట్టం కింద రూపొందిన రూల్స్ ప్రకారం ప్రభుత్వం గానీ, సమర్ధాధికారి గానీ నిర్ణయించిన విధంగా

(హెచ్) అధికార యంత్రాంగం అనగా ఈ కింది పద్ధతులలో ఏర్పాటయిన ప్రభుత్వ స్వపరిపాలనా సంస్థలు

(ఎ) రాజ్యాంగం కింద లేదా రాజ్యాంగం ద్వారా

(బి) పార్లమెంట్ రూపొందించిన ఏ చట్టం ప్రకారమయినా

(సి) రాష్ట్రశాసన సభలు రూపొందించిన మరే చట్టం ప్రకారమయినా

(డి) సముచిత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ లేదా ఉత్తర్వు ద్వారా

(i) సముచిత ప్రభుత్వ సొంతమయిన, నియంత్రణలోవున్న లేదా. గణనీయంగా నిధులు పొందుతున్న సంస్థలు

(ii) ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సముచిత ప్రభుత్వంనుండి గణనీయంగా నిధులు అందుకుంటున్న ప్రభుత్వేతర సంస్థలు కూడా అధికార యంత్రాంగం కిందకే వస్తాయి.

(ఐ) రికార్డు' అనగా

(ఎ) ఏదైనా పత్రం, రాతప్రతి, ఫైలు

(బి) ఏదైనా మైక్రో ఫిల్మ్ మైక్రోఫిష్ (ఫైలు చేయడానికి వీలయిన మైక్రోఫిల్మ్), పత్రం పాక్సిమిలి ప్రతి.

(సి) ఆలాంటి మైక్రోఫిల్ముల నుంచి తీసిన చిత్రం లేక చిత్రాలు (ఆడే సైజులో గానీ, పెద్దవిగా చేసిగానీ)

(డి) కంప్యూటర్ మరేదైనా పరికరం ద్వారా ఉత్పత్తి అయ్యే సమాచారం సంపత్తి

(జె) "సమాచార హక్కు' అనగా ఏ అధికార యంత్రాంగం నియంత్రణ కింద ఉన్న సమాచారాన్నయినా ఈ చట్టం కింద పొందగలిగే హక్కు. (1) పనులనూ, పత్రాలనూ, రికార్డులను తనిఖీ చేసే హక్కు

(ii) రికార్డుల్లో ఉన్న సమాచారాన్ని ఎత్తి రాసుకోవడం, వాటి నకలులు, సర్టిఫైడ్ కాపీలు తీసుకోవడం (iii) సమాచార సంపత్తి సర్టిఫైడ్ శాంపిళ్ళు తీసుకోవడం (iv) డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కాసెట్లు రూపంలో లేక మరే విధమైన ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సమాచారాన్ని పొందడం అలాంటి సమాచారం కంప్యూటర్లోగానీ, మరో పరికరంలో గానీ నిక్షిప్తమై ఉంటే ప్రింట్ అవుట్ల ద్వారా దానిని పొందడం ఈ హక్కులో భాగం.

(కె) "రాష్ట్ర సమాచార కమిషన్' అనగా సెక్షన్ 15 లోని సబ్ సెక్షన్ (1) కింద ఏర్పాటయ్యే రాష్ట్ర సమాచార కమిషన్.

(ఎల్) -రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్', 'రాష్ట్ర సమాచార కమిషనర్" అనగా సెక్షన్ 15 లోని సబ్ సెక్షన్ (3) కింద నియమితులయ్యే రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్.

(ఎమ్) 'రాష్ట్ర పౌర సమాచార అధికారి- అనగా సెక్షన్ 5 లోని సజ్ సెక్షన్ (1) కింద నియమితులయ్యే రాష్ట్ర పౌర సమాచార అధికారి, అదే సెక్షన్ లోని సబ్ సెక్షన్ (2) కింద నియమితులయ్యే రాష్ట్ర సహాయ సమాచార అధికారి కూడా ఈ కోవకే చెందుతారు.

(ఎన్) తృతీయ పక్షం అనగా అధికార యంత్రాంగం సహా సమాచారం కోసం అభ్యర్థించే పౌరుడు కాక ఇతర వ్యక్తి ఎవరైనా.

## ఛాప్టర్ II

**సమాచార హక్కు, అధికార యంత్రాంగాల విధులు**

**3. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం పౌరులందరికీ సమాచారాన్ని పొందే హక్కు ఉంది.**

**4. (1) ప్రతి అధికార యంత్రాంగమూ**

**(ఎ)** ఈ చట్టం ప్రకారం సమాచార హక్కు అమలయ్యేందుకు వీలైన రీతిలో తమ దగ్గరున్న అన్ని రికార్డులనూ పట్టికలు, పద సూచికలతో నిర్వహించాలి. కంప్యూటర్ లీకి ఎక్కించదగిన అన్ని రికార్డులలోని సమాచారం అందుబాటులీ ఉండేందుకు వీలుగా, వనరుల లభ్యతపై ఆధారపడి సహేతుకమైన కాలపరిమితి లోపు
ఆ రికార్డులలోని సమాచారాన్ని దేశవ్యాపిత నెట్వర్క్ లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలి.

**(బి)** చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 120 రోజుల్లోగా కింది వాటిని ప్రచురించాలి.

(i) ఆ అధికార యంత్రాంగానికి సంబంధించిన వివరాలు, పనులు, విధులు

(ii) దాని అధికారులు, ఉద్యోగులకున్న అధికారాలు, విధులు

(iii) పర్యవేక్షణ, జవాబుదారీతనానికి సంబంధించిన మార్గాలతోపాటు, నిర్ణయ ప్రక్రియలో అనుసరించే విధానాలు,

(iv) కార్యనిర్వహణలో పాటించే పద్ధతులు

(v) దాని దగ్గర వున్న. లేక నియంత్రణలో ఉన్న లేదా కార్యనిర్వహణలో దాని ఉద్యోగులు పాటించే నియమ నిబంధనలు, ఆదేశాలు, మాన్యువళ్లు, రికార్డులూ,

(vi) దాని దగ్గర ఉన్న లేక నియంత్రణలో ఉన్న పత్రాల రకాలకు సంబంధించిన ప్రకటన.

(vii) దాని విధానాల రూపకల్పన కోసం లేక వాటి అమలుకకోసం, పౌరులతో సంప్రదింపులు జరిపేందుకు లేక వారి ప్రాతినిధ్యం స్వీకరించేందుకు ఏదైనా పద్ధతి ఉన్నట్లయితే ఆ వివరాలు

(viii) దానిలో భాగంగా గానీ, సలహాలు ఇచ్చేందుకు గానీ ఇద్దరు లేక అంతకన్నా ఎక్కువమంది సభ్యులతో బోర్డులు, కౌన్సిళ్లు, ఇతర సంస్థలు ఏర్పాటై ఉంటే వాటి వివరాల ప్రకటన: వీటన్నింటి సమావేశాలకు ప్రజలను అనుమతిస్తున్నదీ లేనిదీ; ఆ సమావేశాల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉన్నదీ లేనిదీ,

(ix) దాని అధికారులు, ఉద్యోగుల సమాచార సంపుటం

(x) దాని అధికారులు, ఉద్యోగులు పొందే నెలవారీ వేతనం, నిబంధనల ప్రకారం ఉన్న పరిహారం చెల్లింపు వ్యవస్థ వివరాలు,

(xi) అన్ని ప్రణాళికలు, ప్రతిపాదిత వ్యయాలు, జరిపిన చెల్లింపుల వివరాలు, విడివిడిగా పేర్కొంటూ, దాని కింద ఉన్న అన్ని ఏజెన్సీలకూ కేటాయించిన బడ్జెట్ వివరాలు.

(xii) సబ్సిడీ పథకాల అమలు తీరు వాటికి కేటాయించిన నిధులు, ఆ పథకాల లబ్దిదారుల వివరాలు

(xiii) అది మంజూరు చేసే రాయితీలు, పర్మిట్లు, అనుమతులు, పొందిన వారి వివరాలు.

(xiv) అందుబాటులో ఉన్న/నియంత్రణలో ఉన్న సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో కుదించిఉంటే... ఆ వివరాలు

(xv) ప్రజల కోసం ఏదైనా గ్రంథాలయ లేక పఠనాలయం. నిర్వహిస్తూ ఉండి ఉంటే వాటి పనివేళలలతో పాటు, సమాచారం పొందేందుకు ప్రజలకున్న సదుపాయాల వివరాలు.

(xvi) పౌర సమాచార అధికారుల పేర్లు హోదాలు, ఇతర వివరాలు.

(xvii) నిర్ణయించిన తీరుగా ఇతర సమాచారం ఏదైనా, ఆ తర్వాత ఏడాదికోసారి ఈ సమాచారం అంతటినీ సరిచేసి కొత్తగా ఇవ్వడం.

**(సి)** ముఖ్యమైన విధానాలను రూపొందించేటప్పుడు గానీ, ప్రజలపై ప్రభావం చూపే నిర్ణయాలను ప్రకటించేటప్పుడు గానీ వాటికి సంబంధించిన అన్ని వాస్తవాలను ప్రచురించాలి.

**(డి)** పాలనాపరమైన లేక అర్థన్యాయ (క్వాసీ జ్యూడీషియల్) నిర్ణయాలకు గల కారణాలేమిటోల నిర్ణయాల ప్రభావాలకు లోనయ్యే వ్యక్తులకు వివరించాలి.

(2) సమాచారాన్ని పొందడం కోసం ప్రజలు వీలైనంత తక్కువగా ఈ చట్టాన్ని ఆశ్రయించేట్లు చూడడం కోసం సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (బి) నిర్దేశిస్తున్న రీతిగా, ఎవరూ కోరకుండానే వీలైనంత ఎక్కువసమాచారాన్ని ఇంటర్నెట్ తో సహా వివిధ ప్రసార సాధనాల ద్వారా క్రమానుగతంగా ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి.

(3) సబ్ సెక్షన్ (1) నిర్దేశిస్తున్న విధంగా వ్యవహరించేటప్పుడు, ప్రతి సమాచారాన్ని ప్రజలకు తేలికగా అందుబాటులో ఉండే రూపంలో, రీతిలో విస్తృతంగా వ్యాప్తి చేయాలి.

(4) అన్ని రకాల సమాచారాలను వ్యాప్తి చేసేటప్పుడు... ఉచితంగా లేదా ఎంత చౌకగా ఆ పని చేయగలం, స్థానికంగా వాడుకలో ఉన్న భాష సమాచార వ్యాప్తికి స్థానికంగా బాగా ఉపకరించే పద్ధతులు, సమాచారం తేలికగా, వీలైనంతవరకూ ఎలక్ట్రానిక్ రూపంలో కేంద్ర పౌర సమాచార అధికారికి/ రాష్ట్ర పౌర సమాచార అధికారికి అందుబాటులో ఉండటం, రుసుము, లేక /ప్రసార మాధ్యమాల వ్యయం, లేక ప్రచురణ వ్యయం అందుబాటులో ఉండటం వంటి విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**వివరణ:** సబ్ సెక్షన్లు (3), (4) కు సంబంధించి వ్యాప్తి చేయడం అంటే నోటీసు బోర్డులు, వార్తా పత్రికలు బహిరంగ ప్రకటనలు, మీడియా ప్రసారాలు, ఇంటర్నెట్ లేక అధికార యంత్రాంగం కార్యాలయాలను తనిఖీ చేయడం సహా ఇతర మార్గాల ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం,

---

**5.** (1). ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లోగా ప్రతి అధికార యంత్రాంగమూ, ఈ చట్టం కింద సమాచారాన్ని కోరేవారికి ఆ సమాచారాన్ని అందించడం కోసం అన్నిపాలనా యూనిట్లు లేక కార్యాలయాల్లో ఎంతమంది అవసరమో అంతమంది కేంద్ర పౌర సమాచార అధికారులను లేక రాష్ట్ర పౌర సమాచార అధికారులను నియమించాలి.

(2) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలకు విరుద్ధం కాని రీతిలో ఈచట్టం అమలులోకి వచ్చిన తర్వాత వందరోజులలోగా ప్రతి అధికారయంత్రాంగమూ ప్రతి సబ్ డివిజన్ స్థాయిల లేక ఇతర జిల్లా విభాగాల స్థాయిలో సమాచారం కోరుతూ వచ్చే దరఖాస్తులను లేక అప్పీళ్లనుస్వీకరించడానికి ఒకరిని కేంద్ర పౌరసమాచార సహాయ అధికారిగా లేక రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారిగా నియమించాలి. అలా స్వీకరించిన దరఖాస్తులను లేక అప్పీళ్లను ఆ

అధికారులు వెంటనే కేంద్రపౌరసమాచార సహాయ అధికారిగా లేక రాష్ట్ర పౌర సమాచార అధికారికి లేక సెక్షన్ 10లోని సబ్ సెక్షన్ (1) కింద నిర్దిష్టపరిచిన సీనియర్ అధికారికి లేక కేంద్రసమాచార కమిషన్ కు లేక రాష్ట్రసమాచార కమిషన్ కు పంపాలి సమాచారం కోసం దరఖాస్తును లేక అప్పీలునూ కేంద్రపౌరసమాచార సహాయ అధికారికి లేక రాష్ట్ర పౌరసమాచార సహాయ అధికారికీ అందించిన పక్షంలో దానికి జవాబు ఇచ్చేందుకు సెక్షన్ 7 లోని సబ్ సెక్షన్ (1) కింద నిర్ణయించిన కాలపరిమితికి అయిదు రోజులు కలపాల్సి ఉంటుంది.

(3) సమాచారం కోసం వచ్చిన ప్రతి అభ్యర్థననూ ప్రతి కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి పరిశీలించాలి. సమాచారం కోరుతున్న వ్యక్తులకు సహేతుకమైన స్థాయివరకూ సహకారం అందించాలి.

(4) కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి తమ సక్రమ విధి నిర్వహణకు అవసరం అని భావించిన పక్షంలో మరే ఇతర అధికారి సహకారాన్నయినా కోరవచ్చు.

(5) సబ్ సెక్షన్ (4) కింద కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి ఇతర అధికారుల సహకారాన్ని కోరినప్పుడు ఆ అధికారులు ఆ కోరిన సహకారాన్ని అందించాలి. అటువంటి సందర్భాలలో ఈ చట్టంలోని నిబంధనల ఉల్లంఘున కిందకు రాకుండా ఉండేందుకు ఆసహకారం అందించే అధికారులను కేంద్ర పౌర సమాచార అధికారి, లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి గా పరిగణిస్తారు.

---

**6)** (1) ఈ చట్టం కింద సమాచారాన్ని కోరదల్చుకున్న వారు ఇంగ్లీషులో లేక హిందీలో లేక స్థానిక అధికార భాషలో రాతపూర్వకంగా లేక ఎలక్ట్రానిక్ రూపంలో నిర్ణీత రుసుంతోపాటు తమ అభ్యర్థనను కింది వారికి పంపించాల్సి ఉంటుంది. (ఎ) కేంద్ర పౌర సమాచార అధికారికి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారికి లేదా సంబంధిత అధికార యంత్రాంగానికి, (బి) తాము కోరుకున్న సమాచారం వివరాలను పేర్కొంటూ కేంద్ర పౌర సమాచార అధికారికీ లేక పతి రాష పౌర సమాచార పంపించి.. అలా పంపినవిషయాన్ని దరఖాస్తుదారునికి తెలియజేయాలి. ఆ దరఖాస్తును పంపడం వీలైనంత త్వరగా జరగాలి. ఆది దరఖాస్తు అందుకున్ననాటి నుంచి అయిదు రోజులు మించకూడదు.

---

**7.** (1) సెక్షన్ 6 కింద సమాచారం కోసం ఒక అభ్యర్థన అందినప్పుడు కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి సెక్షన్ 5 లోని సబ్ సెక్షన్ (2) సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ (3) నిబంధనలకు సంబంధించి వీలయినంత త్వరగా, అభ్యర్థన అందిననాటినుంచి 30 రోజులలోపు నిర్ణయించిన రుసుము చెల్లించిన దరఖాస్తుదారునికి ఆ సమాచారం అందించాలి. లేదా సెక్షన్లు 8, 9 నిర్దేశిస్తున్న కారణాల ప్రకారం అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు తెలియజేయాలి. దరఖాస్తుదారుడు కోరిన సమాచారం ఓ వ్యక్తి ప్రాణానికి లేక స్వేచ్ఛకు సంబంధించినదయితే దరఖాస్తు అందిన 48 గంటలలోపు ఆ సమాచారం అందించాలి.

(2) సబ్ సెక్షన్ (1)లో నిర్దేశించిన కాలపరిమితిలోపు కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి సమాచారం కోసం అందించిన అభ్యర్థనపై నిర్ణయం ప్రకటించక పోయినట్లయితే ఆ అభ్యర్థనను కేంద్ర పౌర సమాచార అధికార్ లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి తిరస్కరించినట్లు లెక్క.

(3) సమాచారాన్ని అందించడానికి అయ్యే ఖర్చుకోసం మరికొంత రుసుము వసూలు చేసి ఆ సమాచారం అందించాలని కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి

నిర్ణయించినట్లయితే. ఆ రుసుమును చెల్లించాల్సిందిగా కోరుతూ సంబంధిత దరఖాస్తుదారునికి కబురు పంపాలి ఆ కబురులో:

(ఎ) దరఖాస్తుదారు కోరిన సమాచారం అందించేందుకు చెల్లించాల్సిన మరికొంత రుసుము వివరాలు ఉండాలి. సబ్ సెక్షన్

(1) కింద నిర్ణయించిన రుసుము లెక్క ప్రకారం మొత్తం రుసుము ఏ విధంగా లెక్క వేసిందీ తెలియజెపుతూ ఆ రుసుము డిపాజిట్ చెయ్యాల్సిందిగా కోరాలి. కబురు పంపిన రోజు నుంచి రుసుము డిపాజిట్ అయ్యే రోజు వరకూ పట్టిన వ్యవధిని సబ్ సెక్షన్ (1)లో పేర్కొన్న 30 రోజుల కాలపరిమితి నుంచి మినహాయించాలి.

(బి) రుసుముకు సంబంధించిన నిర్ణయం, సమాచారం అందించే పద్ధతి, పునఃపరిశీలనను కోరేందుకు దరఖాస్తుదారుకు ఉన్న హక్కును, అందుకు ఉన్న కాలపరిమితినీ, అనుసరించాల్సిన పద్ధతులనూ, అప్పీలు ఎవరిముందు దాఖలు చేయాలో ఆ వివరాలను కూడా తెలియజెప్పాలి.

(4) ఈ చట్టం కింద ఒక రికార్డును గానీ, అందులో భాగాన్ని కానీ దరఖాస్తుదారుకు చూపించాల్సి వచ్చినప్పుడు, ఆ దరఖాస్తుదారుకు అంగవైకల్యం ఉన్నపుడు, ఆ వ్యక్తి ఆ సమాచారాన్ని పొందేవిధంగా కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఆ వ్యక్తి ఆ సమాచారాన్ని పొందే విధంగా తనిఖీ చేసుకునేందుకు తగిన విధంగా సహాయం చేయాలి.

(5) సమాచారాన్ని అచ్చు రూపంలోనో, ఎలక్ట్రానిక్ రూపంలోనో అందించాల్సినప్పుడు దానికి నిర్ణయించిన రుసుమును సబ్ సెక్షను 6)కు లోబడి, దరఖాస్తుదారు చెల్లించాలి. సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ ( (1), (7) లోని సబ్ సెక్షన్లు (1) (5) నిబంధనల ప్రకారం అనిర్ణయించిన రుసుము సహేతుకంగా ఉండాలి. సముచిత ప్రభుత్వం నిర్ణయించిన దాని ప్రకారం దారిద్య్రరేఖకు దిగువన ఉన్నవారి నుంచి ఎలాంటిరుసుము వసూలు చేయరాదు.

(6) సబ్ సెక్షన్ (1)లో నిర్దేశించిన కాల పరిమితిలోపు సమాచారం ఇవ్వడంలో అధికార యంత్రాంగం విఫలమయిన సందర్భంలో సబ్ సెక్షన్ (5) లో ఉన్న ఏ మాటతోనూ నిమిత్తం లేకుండా దరఖాస్తుదారుకు ఆ సమాచారం ఉచితంగా అందించాలి.

(7) సబ్ సెక్షన్ (1) కింద కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు. సెక్షన్ 11 కింద తృతీయ పక్షంసమర్పించిన వాదనను పరిగణనలోకి తీసుకోవాలి.

(8) సబ్ సెక్షన్ (1) కింద ఒక దరఖాస్తును తిరస్కరించిన పక్షంలో కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి దరఖాస్తుదారునకు ఈ కింది విషయాలు తెలియజెప్పాలి.

(i) అభ్యర్థనను తిరస్కరించడానికి గల కారణాలు (ii) తిరస్కరణపై అప్పీలు చేసుకునేందుకు ఉన్న కాలపరిమితి. (iii) అప్పీలు విచారించే అధికారి వివరాలు

(9) అధికార యంత్రాంగం వనరులు చాలా ఎక్కువ స్థాయిలో ఖర్చయ్యే సందర్భంలోనూ, ఆ రికార్డు భద్రత రక్షణ ప్రమాదంలోపడుతుందన్న సందర్భంలో తప్ప దరఖాస్తుదారు అడిగిన రూపంలోనే సమాచారం ఇవ్వాలి.

**8.** (1) ఈ చట్టంతో సంబంధం లేకుండా ఈ కింది సమాచారాలను పౌరులకు అందించనక్కర్లేదు.

(ఎ) భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రతలపై ప్రభావం చూపించే సమాచారం, దేశ భద్రత, వ్యూహాత్మక, వైజ్ఞానిక ఆర్థికప్రయోజనాలపై, విదేశీ సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపించే సమాచారం. ఏదైనా నేరాన్ని ప్రేరేపించే సమాచారం.

(బి) ఫలానా సమాచారాన్ని ప్రకటించకూడదని ఏదైనా న్యాయస్థానం లేదా ట్రిబ్యునల్ ఆదేశించే ఉన్న పక్షంలో అలాంటి సమాచారం. సమాచార ప్రకటన కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందనుకుంటే అలాంటి సమాచారం

(సి) సమాచారం వెల్లడి పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ హక్కులను ఉల్లంఘించేదయితే అలాంటి సమాచారం.

(డి) వాణిజ్యపరమైన గోప్యత, వ్యాపార రహస్యాలు, మేథోసంపత్తికి సంబంధించిన సమాచారం, సమాచార వెల్లడి వల్ల పోటీరంగంలోతృతీయ పక్షానికి హాని కలిగేట్లయితే అలాంటి సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాలను వెల్లడిచేయాల్సిందేనని సమర్ధాధికారి భావించిన పక్షంలో మాత్రం వెల్లడి చేయవచ్చు.

(ఇ) విశ్వాసబద్ధమైన సంబంధం రీత్యా ఒక వ్యక్తికి అందుబాటులో ఉన్న సమాచారం, విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాన్ని వెల్లడి చేయాల్సిందేనని సమర్ధాధికారి భావించిన పక్షంలో దానిని కూడా వెల్లడిచేయవచ్చు.

(ఎఫ్) ఏదైనా విదేశీ ప్రభుత్వం నుంచి విశ్వాసబద్ధంగా అందిన సమాచారం.

(జి) ఏదైనా సమాచారం వెల్లడివల్ల ఏ వ్యక్తి ప్రాణానికయినా లేక భౌతిక భద్రతకయినా హాని కలుగుతుందంటే అలాంటి సమాచారం, చట్టాల అమలుకోసం, భద్రతాప్రయోజనాల కోసం గోప్యంగా సమాచారం అందించిన లేక సాయపడిన వారి గుర్తిపునకు దారితీసే సమాచారం.

(హెచ్) దర్యాప్తు ప్రక్రియనూ నేరస్థులను పట్టుకునేందుకూ ప్రాసిక్యూట్ చేసేందుకూ అవరోధాలు కల్పించే సమాచారం.

(ఐ) మంత్రిమండలి, కార్యదర్శులు, ఇతర అధికారుల సమాలోచనల సహా కేబినెట్ పత్రాలు, మంత్రిమండలి. తీసుకున్ననిర్ణయాలను అందుకు గల కారణాలను ఆ నిర్ణయాలకు ప్రాతిపదిక అయిన సమాచారాన్ని ఆ విషయం సంపూర్ణంగా ముగిసిన తర్వాతే వెల్లడి చేయాల్సి ఉంటుంది. ఈ సెక్షన్ లో నిర్దేశించిన మినహాయింపుల కిందకు వచ్చే సమాచారాన్ని మాత్రం వెల్లడి చేయరాదు.

(j) ప్రజా కార్యకలాపాలు, ప్రజా ప్రయోజనాలతో సంబంధం లేని వ్యక్తిగత సమాచారం. వ్యక్తుల వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూసే అవాంఛనీయ అవకాశం కల్పించే సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాల వెల్లడి ఉచితమేనని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి లేక అప్పిలేట్ అధికారి భావిస్తే ఈ సమాచారాలను కూడా వెల్లడి చేయవచ్చు. పార్లమెంటుకు లేక రాష్ట్ర శాసనసభకు అందించదగిన ఎలాంటి సమాచారాన్నయినా ఏ వ్యక్తికయినా అందించవచ్చు.

(2) అధికార రహస్యాల చట్టం, 1928తో లేక సబ్ సెక్షన్ (1) ప్రకారం ఇవ్వదగిన మినహాయింపులతో ఎలాంటి నిమిత్తం లేకుండా, రక్షిత ప్రయోజనాలకు కలిగే హాని కన్నా ప్రజా ప్రయోజనాలకు కలిగే మేలు ఎక్కువని అధికార యంత్రాంగం భావించిన పక్షంలో అలాంటి సమాచారాన్ని వెల్లడి చేయవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1) లోని క్లాజులు (ఎ), (సి), (ఐ) లోని నిబంధనలకు సంబంధించి సెక్షన్ 6 కింద సమాచారం కోసం అభ్యర్ధన అందిన రోజుకు 20 సంవత్సరాల ముందు సంబంధించిన ఎలాంటి సంఘటన, విషయానికి సంబంధించిన సమాచారాన్ని అయినా కోరినవారికి అందించవచ్చు. ఆ 20. సంవత్సరాల గడువు ఏ రోజు నుంచి లెక్కించాలన్న ప్రశ్న తలెత్తనప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయమే తుది నిర్ణయం అవుతుంది. ఈ చట్టంలో నిర్దేశించిన అప్పీళ్ల అవకాశం దీనికి కూడా వర్తిస్తుంది.

---

(9) సమాచారం అందించడం వలన రాజ్యానికి చెందినది. కాకుండా ఒక వ్యక్తికి చెందిన కాపీరైట్ ఉల్లంఘన జరిగే పక్షంలో అలాంటి సమాచారం కోసం వచ్చిన అభ్యర్ధనను ఏ రోజు నుంచి సెక్షన్-8లోని నిబంధనలకు భంగం కలగకుండానే తిరస్కరించవచ్చు.

10. (1) వెల్లడినుంచి మినహాయింపు ఉన్న సమాచారం అన్న కారణంతో ఒక అభ్యర్ధనను తిరస్కరించిన సందర్భంలో, ఈ చట్టంలోని నిబంధనలతో నిమిత్తం లేకుండా, మినహాయింపు పొందిన సమాచారం కాక ఆ రికార్డులో ఉన్న ఇతర సమాచారాన్ని విడదీసి చూపగలిగిన పక్షంలో అలాంటి సమాచారాన్ని అందించవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) కింద రికార్డులోని కొద్ది భాగాన్ని మాత్రమే వెల్లడి చేయాలని నిర్ణయించినప్పుడు కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి దరఖాస్తుదారుకు ఈ కింది విషయాలు తెలియజెపుతూ నోటీసు ఇవ్వాలి.

(ఎ) కోరిన రికార్డుల్లో వెల్లడి నుంచి మినహాయింపు పొందిన భాగాన్ని విడదీసి మిగతా భాగాన్ని మాత్రమే వెల్లడి చేస్తున్న విషయం

(బి) ఆ నిర్ణయానికి గల కారణాలు, నిర్ణయానికి ముందు పరిశీలనలో వెల్లడి అయిన అంశాలు, వాటికి సంబంధించిన విషయాలు.

(సి) నిర్ణయం తీసుకున్న వ్యక్తి పేరు హోదా.

(డి) ఆ వ్యక్తి నిర్ణయించిన రుసుము వివరాలు, దరఖాస్తుదారు చెల్లించాల్సిన రుసుము వివరాలు.

(ఇ) నిర్ణయం పునఃపరిశీలించ కోరేందుకు దరఖాస్తుదారుకున్న హక్కులు వసూలు చేసే రుసుము వివరాలు, పునఃపరిశీలన కోరేందుకు గల మార్గాలు సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (1) కింద. నియమితులైన సీనియర్ అధికారి లేక కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ వివరాలు పునఃపరిశీలన కోరేందుకు ఉన్న కాలపరిమితి. పద్ధతి ఇతర వివరాలు.

11. (1) తృతీయ పక్షానికి చెందిన సమాచారం లేక తృతీయ పక్షం అందించిన సమాచారం, దానిని గోప్యమనదిగా ఆ తృతీయ పక్షం భావిస్తున్నప్పుడు, అలాంటి సమాచారాన్ని చట్టం కింద వెల్లడి చేయాలని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి భావించినప్పుడు, ఆ సమాచారం కోసం అభ్యర్ధన అందిన అయిదు రోజుల లోగా కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి సదరుతృతీయ పక్షానికి ఆ అభ్యర్ధన గురించి రాతపూర్వకమైన నోటీసు ఇవ్వాలి. దరఖాస్తుదారు కోరిన రికార్డు లేక సమాచారం లేక అందులో కొంత భాగం వెల్లడిం చేయాలని భావిస్తున్నట్లు తెలుపుతూ, అలా వెల్లడి చేయవచ్చో లేదో మౌఖికంగా గానీ, లిఖితపూర్వకంగా గానీ దఖలు చేయాల్సిందిగా తృతీయ పక్షాన్ని ఆ నోటీసులో కోరాలి. సమాచారాన్ని వెల్లడి చేయాలన్న నిర్ణయం తీసుకునే ముందు తృతీయ పక్షం దఖలును పరిగణనలోకితీసుకోవాలి. చట్టం పరిరక్షిస్తున్న వాణిజ్య, వ్యాపార రహస్యాలను మినహాయించి ఏదైనా సమాచారం వెల్లడి తృతీయ పక్షానికి కలిగించే హానికన్నా ప్రజా ప్రయోజనాలకు చేకూర్చే మేలు ఎక్కువని భావించినపుడు ఆ సమాచారాన్ని వెల్లడి చేయవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) కింద ఒక తృతీయ పక్షానికి నోటీసు ఇచ్చినపుడు, ఆ నోటీసు అందిన నాటి నుంచి పదిరోజులలోగా సమాచార వెల్లడిప్రతిపాదనపై తమ వాదన దాఖలు చేసుకునేందుకు ఆ తృతీయ పక్షానికి అవకాశం ఇవ్వాలి. (3) సెక్షన్ 6 కింద సమాచారం కోరిన అభ్యర్ధన అందినప్పుడు, సబ్ సెక్షన్ (2) కింద తమ వాదన వినిపించేందుకు తృతీయ పక్షానికి అవకాశం ఇచ్చినతర్వాత, అభ్యర్ధన అందిన నాటి నుంచి 40 రోజుల్లోపు సెక్షన్ (7) లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఆ సమాచారాన్ని లేక రికార్డులను లేక అందులోభాగాన్ని వెల్లడి చేయాలా వద్దో నిర్ణయించి, తమ నిర్ణయాన్ని నోటీసు ద్వారా తృతీయ పక్షానికి తెలియజేయాలి

(4) సబ్ సెక్షన్ (3) కింద ఇచ్చిన నోటీసులో. ఆ నోటీసు అందుకున్న తృతీయ పక్షానికి అందులోని నిర్ణయంపై సెక్షన్ 19 కింద అప్పీలుకు వెళ్లేందుకు హక్కు ఉందని కూడా తెలియపరచాలి.

## ఛాప్టర్ III

### కేంద్ర సమాచార కమిషన్

(12) (1) ఈ చట్టం కింద సంక్రమించిన అధికారులను వినియోగించేందుకు, అప్పగించిన బాధ్యతలను నిర్వహించేందుకు అధికార గెజిట్లోనోటిఫికేషన్ ద్వారా కేంద్ర సమాచార కమిషన్ అనే సంస్థను ప్రభుత్వం స్థాపిస్తుంది.

(2) కమిషన్ లో కిందివారు ఉంటారు.

(ఎ) ప్రధాన సమాచార కమిషనర్

(బి) పదిమందికి మించకుండా అవసరమైన సంఖ్యలో కేంద్ర సమాచార కమిషనర్లు

(3) ప్రధాన సమాచార కమిషనర్ ను, కేంద్ర సమాచార కమిషనర్లను ఒక కమిటీ సిఫారసు మేరకు రాష్ట్రపతి నియమిస్తారు. ఆకమిటీలో కిందివారు ఉంటారు.

(ఏ) ప్రధానమంత్రి కమిటీకి ఛైర్ పర్సన్ గా వ్యవహరిస్తారు.

(బి) లోక్ సభలో ప్రతిపక్షనేత

(సి) ప్రధానమంత్రి నామినేట్ చేసే ఒక కేంద్ర క్యాబినేట్ మంత్రి,

(వివరణ : లోక్ సభలో గుర్తింపుపొందిన ప్రతిపక్ష నాయకుడు లేకపోతే ప్రతిపక్ష పార్టీలో అతిపెద్ద పార్టీ నాయకుణ్ని ప్రతిపక్ష నేతగాపరిగణిస్తారు.)




(4) కేంద్ర సమాచార కమిషన్ కార్యకలాపాల సాధారణ పర్యవేక్షణ. దిశానిర్దేశం నిర్వహణ అధికారాలు ప్రధాన సమాచార కమిషనర్ కుసంక్రమిస్తాయి. ఈ అధికారాల వినియోగంలో ప్రధాన సమాచార కమిషనర్ కు కేంద్ర సమాచార కమిషనర్లు సాయపడతారు. ఈ చట్టంకింద స్వతంత్ర ప్రతిపత్తిలో మరే అధికారానికి లోబడకుండా కేంద్ర సమాచార కమిషన్ వినియోగించే అన్ని అధికారాలనూ, నిర్వహించే అన్ని పనులనూ కేంద్ర సమాచార కమిషనర్ వినియోగించవచ్చు. నిర్వహించవచ్చు.

(5) ప్రధాన కమిషనర్ సమాచార కమిషనర్లు ప్రజా జీవనంలో సుప్రసిద్ధులై ఉండాలి. వారికి విషయ పరిజ్ఞానం, చట్టం, శాస్త్ర సాంకేతికరంగాలు, సామాజిక సేవ, మేనేజ్ మెంట్, జర్నలిజం. ప్రసార మాధ్యమాలు, కార్యనిర్వహణ పరిపాలనలో అనుభవం ఉండాలి.

(6) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ పార్లమెంట్ సభ్యులు గానీ రాష్ట్రాలు లేక కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభ్యులుగానీ అయి ఉండరాదు. ఆర్థికంగా లాభం చేకూరే ఏ ఇతర పదవిలోనూ ఉండరాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం ఉండకూడదు. ఏ ఇతర వ్యాపారాన్ని గానీ వృత్తిని: గాని నిర్వహించరాదు.

(7) కేంద్ర సమాచార కమిషన్ కేంద్ర కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ముందుగా ఆమోదం పొందిన తర్వాత కేంద్రసమాచార కమిషన్ దేశంలోని ఇతర ప్రాంతాల్లో కార్యాలయాలు నెలకొల్పవచ్చు.

---

13. (1) ప్రధాన సమాచార కమిషనర్ ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి అయిదేళ్లపాటు పదవిలో ఉంటారు. ప్రధాన సమాచారకమిషనర్ పునర్నియామకానికి అవకాశం లేదు. 65 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత ఏ సమాచార కమిషనర్ కూడా పదవిలో ఉండేందుకు వీలులేదు.

(2) ప్రతి సమాచార కమిషనర్ పదవి చేపట్టిన నాటి నుంచి అయిదేళ్లపాటు లేక 65 ఏళ్ల వయస్సు వచ్చేవరకూ ఏది ముందయితే అంతవరకూ పదవిలో ఉంటారు. పదవీ విరమణ తర్వాత పునర్నియామకానికి అవకాశం లేదు. ఈ సబ్ సెక్షన్ కింద పదవీ విరమణచేసే ఏ సమాచార కమిషనర్ కు అయినా సెక్షన్ 12, సబ్ సెక్షన్ (3) లో నిర్దేశించిన విధంగా ప్రధాన సమాచార కమిషనర్ గా నియమితులయ్యే అర్హత ఉంటుంది. అలా ప్రధాన సమాచార కమిషనర్ గా నియమితులైన వ్యక్తి ఈ రెండు పదవుల్లోనూ కలిపి అయిదేళ్లకు మించి పదవిలో ఉండరాదు.

(3) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ పదవిలో ప్రవేశించే ముందు రాష్ట్రపతి ఎదుటగానీ, ఈ పనికోసం రాష్ట్రపతి నియమించిన మరో వ్యక్తి ముందుగానీ మొదటి షెడ్యూల్లో పొందుపరిచిన పద్ధతిలో పదవీ ప్రమాణస్వీకారం చేయాలి.


(4) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ఎప్పుడైనా స్వదస్తూరితో రాష్ట్రపతికి లేఖ రాసి పదవికి రాజీనామా సమర్పించవచ్చు. సెక్షన్ 14లో నిర్దేశించిన రీతిలో ప్రధాన సమాచార కమిషనర్ ను లేక సమాచార కమిషనర్ నూ పదవి నుండి తొలగించవచ్చు.

(5) వేతనాలు, అలవెన్సులు, ఇతర సర్వీసు నియమ నిబంధనలు:

(ఎ) ప్రధాన సమాచార కమిషనర్ కు ప్రధాన ఎన్నికల కమిషనర్ తో సమానంగా ఉంటాయి.

(బి) సమాచార కమిషనర్ కు ఎన్నికల కమిషనర్ తో సమానంగా ఉంటాయి. ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్ నియమితులైన సమయంలో, గతంలో కేంద్ర ప్రభుత్వం కింద లేక రాష్ట ప్రభుత్వం కింద చేసిన సర్వీసుకు పెన్షన్ తీసుకుంటున్నట్లయితే (వికలాంగులు, గాయపడిన వారికి ఇచ్చే పెన్షన్ కాకుండా) ఒకేసారి చెల్లింపు కోసం మార్పించుకున్న పెన్షన్. గ్రాట్యుటీ మినహా ఇతర పదవీవిరమణ లాభాలతో సమానమైన పెన్షన్ సహా ఆ మొత్తాన్ని వేతనం నుంచి మినహాయిస్తారు. ప్రధాన సమాచార కమిషనర్, సమాచారకమిషనర్లు తమ నియామక సమయంలో, గతంలో కేంద్ర చట్టాల కింద లేక రాష్ట్ర చట్టాల కింద ఏర్పాటైన కార్పొరేషన్లలో చేసిన సర్వీసుకూ లేక కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంలోని లేక నియంత్రణలోని ప్రభుత్వ కంపెనీలలో చేసిన సర్వీసుకు పదవీ విరమణ లబ్ధి పొందుతున్నట్లయితే ఆ లబ్ధికిసమానమైన పెన్షన్ మొత్తాన్ని మినహాయించి వేతనం చెల్లిస్తారు. ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్ల నియామకంతర్వాత వారి వేతనాలు, అలవెన్సులు, సర్వీసు నియను నిబంధనలను వారికి నష్టం కలిగించే రీతిలో మార్చడం జరగదు.

(6) ఈ చట్టం కింద నిర్వహించాల్సిన కార్యాలను సమర్ధవంతంగా నిర్వహించడం కోసం అవసరమైన అధికారులనూ ఉద్యోగులనూ కేంద్రప్రభుత్వం ప్రధాన సమాచార కమీషనర్ కూ, సమాచార కమిషనర్లకూ అందిస్తుంది. ఆ అధికారులుకూ, ఉద్యోగులకూ చెల్లించాల్సిన వేతనాలు ఎలవెన్సుల విషయంలో, సర్వీసు నియమనిబంధనల విషయంలో నిర్ణీత పద్ధతిలో వ్యవహరిస్తారు



14. (1) నిరూపిత అనుచిత ప్రవర్తన ఆశక్తత కారణాలతో సబ్ సెక్షన్ (3)లోని నిబంధనలకు లోబడి ప్రధాన సమాచార కమిషనరు,లేక ఏ సమాచార కమిషనర్ ను అయినా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా మాత్రమే పదవి నుంచి తొలగించవచ్చు. రాష్ట్రపతి సూచనమేరకుసుప్రీంకోర్టు విచారణ జరిపి అనుచిత ప్రవర్తన లేక ఆశక్తత కారణంతో ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషనర్ను పదవి నుంచితొలగించవచ్చని చెప్పిన తర్వాత రాష్ట్రపతి ఆ ఉత్తర్వును జారీ చేయాలి.

(2) సబ్ సెక్షన్ (1) కింద ప్రధాన కమిషనర్ లేక సమాచార కమిషనర్ పై విచారణకు సుప్రీంకోర్టుకు సూచించిన తర్వాత, ఆ విచారణజరుగుతున్న సమయంలో సదరు ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషినర్ ను సుప్రీంకోర్టు నివేదిక అంది ఉత్తర్వు జారీ చేసేంతవరకు రాష్ట్రపతి సస్పెండ్ చేయవచ్చు. అవసరం అనుకున్న పక్షంలో కార్యాలయంలోకి ప్రవేశించకుండా నిషేదించవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా ప్రధాన సమాచార కమిషనర్ ను లేక సమాచార కమిషనర్ ను రాష్ట్రపతి తన ఉత్తర్వుల ద్వారా ఈ కిందికారణాలతో పదవి నుంచి తొలగించవచ్చు.

(ఎ) దివాళా తీసినట్లు నిర్ణయమైనపుడు

(బి) ఏదైనా నేర నిరూపణ జరిగి, ఆ నేరం నీతి బాహ్యమైనదని రాష్ట్రపతి భావించినప్పుడు,


(సి) ఆర్థికలాభం కోసం పదవిలో ఉన్నప్పుడు తన విధి నిర్వహణలో సంబంధం లేని ఇతర పనులు చేసినప్పుడు.

(డి) శారీరకంగా లేకమానసికంగా దుర్బలులై పదవిలో కొనసాగేందుకు పనికిరాకుండా పోయారని రాష్ట్రపతి భావించినప్పుడు

(ఇ) ప్రధాన సమాచార కమిషనర్ లేక సమాచార కమిషినర్ తమ విధి నిర్వహణకు నష్టం చేకూర్చే అవకాశం ఉన్న ఆర్థిక ప్రయోజనాలనూ, ఇతరతా ప్రయోజనాలను పొందినప్పుడు

(4) కేంద్ర ప్రభుత్వం లేకదాని తరుపున చేసుకున్న ఏ ఒప్పందం, కాంట్రాక్టులోనయినా ప్రధాన సమాచార కమిషనర్ లేకసమాచార కమిషనర్ అయినా ఏ తరహాలోనయినా ఆసక్తి చూపించినా. కల్పించుకున్నాసబ్ సెక్షన్ (1)లో పేర్కొన్న అనుచిత ప్రవర్తన కు పాల్పడినట్లు లెక్క. ఏదయినా ఇన్ కార్పొరేటెడ్ కంపెనీ లాభాలు ఆదాయాలు, రాబడుల్లో సభ్యుడిగా కాక మరో విధంగా పాలు పంచుకున్న సందర్భం కూడా అనుచిత ప్రవర్తన కిందకు వస్తుంది.






# భారత్-పాక్ ఉద్రిక్తతలు.. ఏపీ సర్కారు చర్యలు




భారతదేశం- పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తన విద్యార్థుల భద్రతను నిర్ధారించడానికి చురుకైన చర్యలు తీసుకుంది. పంజాబ్, జమ్మూ అండ్ కాశ్మీర్, రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాల నుండి తన విద్యార్థులను సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి రాష్ట్రం 24 గంటలూ అత్యవసర చర్యలు చేపడుతోంది. వారు తమ ఇళ్లకు తిరిగి వెళ్ళేటప్పుడు వారికి ఆశ్రయం, ఆహారం- సహాయాన్ని అందిస్తోంది.ఈ క్రమంలో 441 మంది విద్యార్థులు ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌కు చేరుకున్నారు. వీరిలో 158 మంది ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని వారి స్వస్థలాలకు తిరిగి వచ్చారు. ప్రస్తుతం 283 మంది విద్యార్థులు ఏపీ భవన్‌లో ఉంటున్నారు. వీరిలో ఎన్ఐటీ శ్రీనగర్ నుండి 130 మంది, ఎల్పీయూ విశ్వవిద్యాలయం నుండి 120 మంది, షేర్-ఎ-కాశ్మీర్ విశ్వవిద్యాలయం నుండి 16 మంది, పంజాబ్‌లోని లామ్రిన్ టెక్ స్కిల్స్ విశ్వవిద్యాలయం నుండి 10 మంది ఉన్నారు.. ఎన్ఐటీ శ్రీనగర్ నుండి అదనంగా 20 మంది విద్యార్థులు సోమవారం సాయంత్రం నాటికి చేరుకునే అవకాశం ఉంది. వారి ప్రయాణాన్ని సులభతరం చేయడానికి, ప్రభుత్వం రైలు టిక్కెట్ల కోసం 40 అత్యవసర కోటా (EQ) లేఖలను జారీ చేసింది. ప్రస్తుతం ఏపీ భవన్‌లో ఉన్న 300 మంది విద్యార్థులకు ఆహారం ఏర్పాటు చేయబడుతోంది. ఈ విద్యార్థులు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చేలా రాష్ట్రం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

# ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు సేవలు వాట్సాప్‌లో




పౌర సరఫరా సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త డిజిటల్ విధానాలను ప్రవేశపెట్టింది. వాటిలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి వాట్సాప్ వాడకం కూడా ఉంది. మే 15 నుండి ప్రజలు కొత్త బియ్యం కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా 95523 00009 నంబర్‌కు "హలో" సందేశం పంపడం ద్వారా ఇంటి నుండే నేరుగా ఆరు అనుబంధ సేవలను పొందవచ్చని ఆహార- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.గుంటూరు జిల్లా తెనాలిలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన నాదెండ్ల మనోహర్, మే 8న గ్రామ- వార్డు సచివాలయాల ద్వారా ఈ సేవలను ఇప్పటికే ప్రారంభించామని చెప్పారు. ఈ సేవల్లో కొత్త బియ్యం కార్డులు జారీ చేయడం, కార్డు విభజన, చిరునామా మార్పు, కుటుంబ సభ్యుల చేర్పులు, తొలగింపు, కార్డు సరెండర్ ఉన్నాయి. ఇప్పటివరకు, 72,519 మంది ఈ సేవలను ఉపయోగించుకున్నారని అన్నారు. జూన్ నాటికి అర్హులైన వారందరికీ స్మార్ట్ కార్డుల రూపంలో కొత్త బియ్యం కార్డులు ఉచితంగా లభిస్తాయని నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులందరి గురించి వివరణాత్మక సమాచారం ఉంటుంది.

# వాట్సాప్‌లోనూ వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు






ఎమ్మార్పీ(MRP) కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం వాట్సాప్ చాట్‌బాట్' సేవలను తీసుకొచ్చింది.

వాట్సాప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చు.

ప్రతి రోజూ వేల ఫిర్యాదులు నమోదవుతుండగా అందులో పరిష్కారమైన కేసులకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ https:/consumerhelpline.gov.in/ వెబ్‌సైట్‌లో ఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్ పేరుతో పొందుపరుస్తోంది

**పరిష్కార ప్రక్రియకు కాలపరిమితి ఎంత?**

పోర్టల్ ద్వారా అందే ప్రతి ఫిర్యాదును సంబంధిత కంపెనీ / ఏజెన్సీ మొదలైన వాటితో సత్వర పరిష్కారం కోసం తీసుకువెళతారు. తార్కిక ముగింపుకు రావడానికి గరిష్టంగా 30 రోజులు పట్టవచ్చు.

**వినియోగదారుల వ్యవహారాల శాఖలో కాంటాక్ట్ వ్యక్తి ఎవరు?**

డైరెక్టర్ (PG) వినియోగదారుల వ్యవహారాల విభాగం

కృషి భవన్. న్యూఢిల్లీ - 110001

ఇమెయిల్ : dirpg-ca[at]nic[dot]in

# విద్యార్థులకు కోర్సు పూర్తయిన తర్వాత ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే రూ.15 లక్షల జరిమానా

ఆంధ్రప్రదేశ్‌లో,విద్యార్థులు అసలు విద్యా ధృవీకరణ పత్రాలను కళాశాలలు నిలుపుకోవడం పూర్తిగా నిషేధించబడింది. విద్యార్థులుకు అసౌకర్యం మరియు సంభావ్య వేధింపులను నివారించడానికి ఈ నిషేధం అమలులో ఉంది. ప్రవేశాలు లేదా ఇతర పరిపాలనా ప్రయోజనాల కోసం పత్రాలను భౌతికంగా ధృవీకరించడానికి మాత్రమే విద్యా సంస్థలు అనుమతించబడతాయి, కానీ వారు వెంటనే అసలు సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వాలి.

**కాలేజీ అడ్మిషన్ కి ఒరిజినల్ డాక్యుమెంట్లు అవసరమా?**

ఇంకా, నోటిఫికేషన్ ప్రకారం, ఉన్నత విద్యా సంస్థ విద్యార్థి ప్రవేశ సమయంలో అతని/ఆమె సమక్షంలో అసలైన వాటిని భౌతికంగా ధృవీకరించాలి మరియు వాటి ప్రామాణికత మరియు నిజాయితీ గురించి తాము సంతృప్తి చెందిన వెంటనే వాటిని తిరిగి ఇవ్వాలి, వాటి కాపీలను విద్యార్థి స్వయంగా ధృవీకరించి రికార్డు కోసం ఉంచుకోవాలి.

రాష్ట్రంలో నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరించింది. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి సంస్థలకు రూ.15 లక్షల జరిమానా విధిస్తామన్న కమిషన్. కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఇవి విద్యార్థుల చదువులు, ఉద్యోగావకాశాలను దెబ్బతీస్తాయి. ఇలాంటి సంస్థలకు జరిమానా, గుర్తింపు రద్దుచేసేందుకు విశ్వవిద్యాలయానికి సిఫార్సు చేస్తామన్న కమిషన్.

రూల్స్ ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాసంస్థలు తీసుకోకూడదు. విద్యార్థులకు సమస్యలు ఉంటే # 87126 27318, 08645-274445 # లకు ఫిర్యాదు చేయవచ్చు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక టోల్ ఫ్రీ నెంబర్.ap. 1100🙏 జిల్లా కలెక్టర్లకు స్పందనలో ఫిర్యాదులు చెయ్యొచ్చు రాష్ట్ర ప్రజలు. తల్లిదండ్రులు..

**UGC నిబంధనలు:**

- ఉన్నత విద్యా సంస్థలు (HEIలు) అధ్యాపకులు లేదా విద్యార్థుల అసలు సర్టిఫికెట్లను నిలుపుకోకూడదని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) ఆదేశాలు జారీ చేసింది.

**చట్టపరమైన ఆధారం లేదు:**

- ఆంధ్రప్రదేశ్‌లోని ఉన్నత విద్యాసంస్థలు అసలు సర్టిఫికెట్లను నిలుపుకోవడానికి ఎటువంటి చట్టపరమైన ఆధారం లేదు.

**ధృవీకరణ మాత్రమే:**

- సంస్థలు ధృవీకరణ ప్రయోజనాల కోసం అసలు ధృవపత్రాలను అభ్యర్థించవచ్చు, కానీ ధృవీకరణ పూర్తయిన వెంటనే వీటిని తిరిగి ఇవ్వాలి.

**పాటించకపోవడం వల్ల కలిగే పరిణామాలు:**

- నిబంధనలను ఉల్లంఘించి, అసలు సర్టిఫికెట్లను నిలుపుకున్న ఉన్నత విద్యా సంస్థలు శిక్షార్హమైన చర్యలను ఎదుర్కోవలసి ఉంటుంది, వీటిలో అనుబంధాన్ని రద్దు చేయడం లేదా గుర్తింపును ఉపసంహరించుకోవడం వంటి సంభావ్య చర్యలు ఉంటాయి.

**ఫిర్యాదుల పరిష్కారం:**

- అసలు సర్టిఫికెట్ల నిలుపుదల లేదా తిరిగి ఇవ్వడానికి సంబంధించిన ఫిర్యాదులు మరియు

- ఆందోళనలను పరిష్కరించడానికి ఉన్నత విద్యా సంస్థలు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి.

**నిర్దిష్ట ఉదాహరణలు:**

- నిలిపివేసిన ఏవైనా ఒరిజినల్ సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వాలని మరియు నిబంధనలను పాటించాలని అన్ని ఉన్నత విద్యా సంస్థలు (HEIలు) ఆదేశిస్తూ AP ఉన్నత విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ (APHERMC) నోటిఫికేషన్లు జారీ చేసింది .

**డిజిటలైజేషన్ చొరవలు:**

- ప్రభుత్వం రికార్డుల డిజిటలైజేషన్‌ను కూడా ప్రోత్సహిస్తోంది, ఇది పత్రాలను భౌతికంగా భద్రపరచాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది





Government of India
Department of Consumer Affairs
Ministry of Consumer Affairs, Food & Public Distribution
**National Consumer Helpline (NCH) 2.0**

## ADDRESSES OF THE ANDHRA PRADESH DISTRICT CONSUMER COMMISSIONS

| | | | |
|---|---|---|---|
| 1 | Ananthapuramu Dis | District Court Premi Anantapuramu – 51 | 08554 – 220893 |
| 2 | Chittoor–I District C | District Court Comp Prakasam High Road Chittoor – 517001 | 08572 – 233577 |
| 3 | Chittoor–II at Tirupa | D. No.6-153/1, 4th F TTD New By Pass Ro Near M. R. Palle Poli Station, Tirupathi – | 0877 – 2246744 |
| 4 | East Godavari-I at K | District Court Comp Kacheripeta, Opp to Office, Kakinada – 5 E.G. District | 0884 – 2378821 |
| 5 | East Godavari-II at R | Magistrate Court Co Opp to III Town Poli Station, Aryapuram, Rajahmundry – 5331 | 0883 – 2467288 |
| 6 | Guntur District Consumer Disputes | District Court Comp Nagarampallem, Guntur-522004 | 0863 – 2241500 |
| 7 | Kadapa District Con | Old Collectorate Co Y.S.R. (Kadapa) – 51 | 08562 – 247201 |
| 8 | Krishna –I at Machili Redressal Commissi | Near Pinamaneni Te Guild Association, E Machilipatnam – 52 Krishna District | 08672 - 229832 |
| 9 | Krishna-II at Vijayaw | Near Civil Courts, Beside A. S. Rama R Governorpet, Vijayawada-520002 | 0866 – 2573161 |
| 10 | Kurnool District Cor | Munsif Court Comp Near Sai Baba Temp Kurnool – 518001 | 08518 – 245688 |
| 11 | SPSR Nellore Distric Redressal Commissi | Golden Jubilee Bha Collectorate Compo SPSR Nellore - 5240 | 0861 – 2337063 |
| 12 | Prakasam at Ongole | Opp. : SSN Junior C Beside Traffic Police Layer Pet Extension Ongole – 523002 | 08592 – 231292 |
| 13 | Srikakulam District | District Court Comp Opp to RTC Comple Srikakulam – 53200 | 08942 - 224468 |
| 14 | Visakhapatnam-I Dis | D. No.29-45-2/1, 1st Floors, Old SVI Colo Opposite District Co Building, Visakhapat | 0891 – 2746026 |
| 15 | Visakhapatnam-II Di | D. No.29-45-2/1, 1st Floors, Old SVI Colo Opposite District Co Building, Visakhapat | 0891-2734128 |
| 16 | Vizianagaram Distric | Pradeepnagar, Near District Court Comp Vizianagaram - 5352 | 08922 – 221640 |
| 17 | West Godavari at El | District Court Premi Eluru – 515001, W.G. District | 08812 – 239670 |

# పిఠాపురంలో అనాథలకు పూర్తి జీతాన్ని విరాళంగా ఇచ్చిన పవన్ కళ్యాణ్



ఉప ముఖ్యమంత్రి మరియు పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన శాసనసభ జీతం విషయంలో ఒక ముఖ్యమైన నిర్ణయాన్ని ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలు చాలా వినూత్నంగా ఉంటాయి. తను రాజకీయాల్లో ఉన్నంతకాలం తన జీతాన్ని పిఠాపురం లో ఉన్న అనాథ పిల్లలని ఆదుకోవడానికి ఇస్తున్నట్టు అధికారికంగా ప్రకటన చేయడం పార్టీ వర్గాల్లో మరియు పిఠాపురం వాసుల్లో ఆనందాన్ని నింపిందనే చెప్పొచ్చు. ఎమ్మెల్యేగా తన సంపాదన మొత్తాన్ని పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలను ఆదుకోవడానికి అంకితం చేస్తానని ఆయన ప్రకటించారు.

ఈ నిర్ణయం గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, పిఠాపురం ప్రజలు తనను ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా ఎన్నుకున్నారని అన్నారు. ఓటర్ల అంచనాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం మరియు దాని సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా తనకు వచ్చే జీతాన్ని తన నియోజకవర్గంలోనే ప్రత్యేకంగా వినియోగించాలని నిర్ణయించుకున్నానని ఆయన అన్నారు. ఈ నిబద్ధతలో భాగంగా, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల భవిష్యత్తు మరియు సంక్షేమానికి పూర్తి మొత్తాన్ని కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. తన పదవీకాలం అంతా తన నెలవారీ జీతం అనాథ పిల్లల సంక్షేమానికే వినియోగిస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శుక్రవారం, మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో, పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు తన జీతం నుండి ఆర్థిక సహాయం అందించారు. ప్రతి బిడ్డకు నెలకు ₹5,000, మొత్తం ₹2,10,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.తన జీతంలో మిగిలిన భాగాన్ని కూడా ఈ పిల్లల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తానని ఆయన అన్నారు. శుక్రవారం, హాజరైన 32 మంది పిల్లలకు ఆయన స్వయంగా సహాయం అందజేశారు మరియు మిగిలిన పది మందికి జిల్లా యంత్రాంగం ద్వారా సహాయం అందుతుందని ప్రకటించారు. ఈ సహాయాన్ని నెలవారీగా పిల్లలకు వారి ఇళ్లకు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.


# భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణం



▪ **రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తిగా చరిత్రలోకి..**

సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్లో ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రితోపాటు, కేంద్ర మంత్రులు, ఇతర అతిథుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు అభినందనలు తెలిపారు. 2019 మే 24 నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న ఆయన అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా చరిత్రాత్మక తీర్పుల్ని వెలువరించారు. సీజేఐగా ఆరు నెలలు కొనసాగి నవంబరు 23న పదవీవిరమణ చేస్తారు. సీజేఐ పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తిగా గవాయ్ పేరు పొందారు. మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబరు 24న జన్మించిన గవాయ్ 1985 మార్చి 16న న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 2003 నవంబరు 14న బాంబే హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ గవాయ్ 2005 నవంబరు 12న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొంది ఆ హైకోర్టు ప్రధాన ధర్మాసనం ఉన్న ముంబయితోపాటు, నాగ్పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో సేవలందించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. గత ఆరేళ్లలో జస్టిస్ గవాయ్ సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని రాజ్యాంగ, పరిపాలన, సివిల్, క్రిమినల్ చట్టాలు, వాణిజ్య వివాదాలు, ఆర్బిట్రేషన్, విద్యుత్తు, విద్య, పర్యావరణానికి సంబంధించిన కేసులను విచారించారు.

## ఏపీకి రానున్న మరో కీలక ప్రాజెక్టు



తిరుపతి :ఏపీ రాష్ట్రానికి మరో కీలక ప్రాజెక్టు రానుంది. ఏపీలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఏపీతో పాటు గుజరాత్, తమిళనాడులో కూడా నౌకల తయారీ కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే వీటికి అవసరమైన స్థలాలను కూడా కేంద్రం ఎంపిక చేసింది.త్వరలో ఏపీలోని దుగరాజా పట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నారు.

## UPSC ఛైర్మన్ గా రక్షణశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ గా రక్షణశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ నియమితులు అయ్యారు.ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతకుముందు ఈ స్థానంలో ప్రీతి సుదాన్ ఛైర్మన్గా ఉన్నారు.ఆమె పదవీకాలం ఏప్రిల్ 29న ముగిసింది. దీంతో అప్పటినుంచి ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో అజయ్ కుమార్ ను నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. యూపీఎస్సీ కొత్త ఛైర్మన్ నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపధి ముర్ము ఆమోదించారు


## ఏసీబీకి చిక్కిన గ్రామ రెవెన్యూ కార్యదర్శి

విజయనగరం :విజయనగరం జిల్లా జామి మండలం అలమండ వీఆర్వో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అలమండకు చెందిన మిడతాడ సూరీడమ్మ జామి తాసిల్దార్ కార్యాలయంలో తన భూమిని ఆన్ లైన్ లో మ్యుటేషన్ చేయుటకు దరఖాస్తు చేసుకుంది. దీంతో వీఆర్వో ఆర్నేపల్లి వేణు వారి నుండి రూ.15 వేలు లంచం డిమాండ్ చేయడంతో వారు ఏసీబీని ఆశ్రయించారు.మంగళవారం రాత్రి వీఆర్వో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు అధికారులు బుధవారం తెలిపారు



# లోకేష్ గారు స్కాలర్షిప్లు పాత బకాయిలు మంజూరు చేయండి

## మా పిల్లల జీవితాలు కాపాడండి - ఇంజినీరింగ్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన





- గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకి బలైపోతున్న స్కాలర్షిప్ మీద చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు
- ఆవేదనకు గురి చేస్తున్న కాలేజ్ యాజమాన్యాలు
- క్యాంపస్ ప్లేస్మెంట్ లు వచ్చిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆపుతున్న కొన్ని కళాశాలలు
- కేవలం పాత ప్రభుత్వంలో స్కాలర్షిప్లు మంజూరు కాకపోవడం
- మీ ప్రభుత్వం అయినా సరే ఆదుకోండి లోకేష్ గారు అంటున్న తల్లిదండ్రులు

చాలామంది తల్లిదండ్రులు స్కాలర్షిప్లు విషయం ప్రభుత్వానికి చెప్పలేక అటు కాలేజీ యాజమా న్యాలకు నచ్చజెప్పలేక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి కొందరు, చదువులు కొనసాగుతాయా? లేదా? అని ఆవేదంలో మరికొందరు, మా అబ్బాయి లేదా మా అమ్మాయిని సెమిస్టర్ ఫీజు కట్టించుకుంటారా? లేదా? ఒకవేళ సోషల్ వెల్ఫేర్ అధికారులకు గాని ప్రభుత్వానికి గాని ఈ స్కాలర్షిప్లు విషయమై ఫిర్యాదు చేద్దామంటే వారి పిల్లలకి మార్కులు తీసేస్తారేమో అని, లేదా క్లాస్ రూమ్ లో టీచర్లు, యాజమాన్యం వేధిస్తుందా? అని భయంతో కొందరు తల్లిదండ్రులు భయభ్రాంతులతో బ్రతుకుతున్నారు. రెక్క ఆడితే గాని డొక్కా ఆడని బతుకులకి ప్రభుత్వం బాసటగా నిలబడి మీరు మంచి ర్యాంకు తెచ్చుకొని ఏ కాలేజీలో చదువుకుంటారో చదువుకోండి, మీకు అండగా మేము ఉంటాం, మీ ఫీజులు మేం కడతాం అంటూ ఒక జాయినింగ్ లెటర్ ప్రభుత్వం తరఫున ఇవ్వడంతో తల్లిదండ్రులు కాలేజీల్లో జాయిన్ చేశారు గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచితమైన నిర్ణయాలు వలన స్కాలర్షిప్ డబ్బులు తల్లి ఎకౌంట్లో జమవడం తదుపరి తల్లి మరియు విద్యార్థి కలిపి ఒక జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలని ఆ అకౌంట్ లో వేయడం, ఇలా వేయడం వలన కళాశాలలు కూడా నీ అకౌంట్ లోనే డబ్బులు పడతాయి కదా ఎప్పటికైనా మీ అకౌంట్లోనే పడతాయి మీరు ఏం చేస్తారో తెలియదు ముందు మాకు డబ్బులు కట్టండి అనే ధోరణితో ఉండడం వల్ల చాలా మంది

తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. స్వేచ్ఛగా ఆనందంగా చదువుకోవాల్సిన చదువుకు చదవలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. కానీ ఒక సామాజిక బాధ్యతతో పవర్ ఆఫ్ ఆర్టిఐ మాసపత్రిక టీం ఒక సదుద్దేశంతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సాహసించాము దీనిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని భావిస్తున్నాము. ఈ విషయంలో చాలామంది తల్లిదండ్రులు వెల్ఫేర్ కి మరియు ప్రభుత్వానికి నిర్భయంగా తెలియజేస్తున్న పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయని చెప్పొచ్చు ప్రభుత్వం కూడా దానిని సానుకూలంగానే తీసుకొని సమస్య పరిష్కార దిశగా ఆలోచిస్తున్న ప్రభుత్వం గత ప్రభుత్వంలో 2023-24 సంవత్సరమునకు గాను మంజూరు కానీ మూడు విడతల స్కాలర్షిప్లు సమస్యకి పరిష్కారం దొరుకుతుందని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చాలామంది తల్లిదండ్రులు ఆవేదన గురవుతున్నాను డబ్బులు కట్టలేని పరిస్థితులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసే స్కాలర్షిప్ ని బేస్ చేసుకుని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించుకుంటున్నారు, కానీ గత ప్రభుత్వం 2023-24 కి సంబంధించి డిగ్రీ ,పాలిటెక్నిక్, బిటెక్ మొదలగున కోర్సులకు సంబంధించి స్కాలర్షిప్లు ఒక విడత మాత్రమే మంజూరు చేసింది తదుపరి మూడువిడతలు మంజూరు చేయలేదు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కొత్త స్కాలర్షిప్లు 2024-25 కు సంబంధించి తమ ప్రభుత్వం మంజూరు చేసి ఉంది కానీ పాత స్కాలర్షిప్ విషయమై కాలేజీల పాత బకాయిలు కట్టమని ఒత్తిడి చేస్తున్నారు కొన్ని కాలేజీలు అయితే సెమిస్టర్ ఫీజులు కూడా ఆపిన సందర్భాలు కూడా ఉన్నాయి.అప్పటికి ఏదో అలాగా కాలేజీ వారిని బ్రతిమాలి, వారి చెప్పినట్టు లెటర్స్ వ్రాసి ఇచ్చి వారి పిల్లల్ని ఆ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు కట్టించుకోమని బ్రతిమాలి బ్రతిమాలుగా ఒప్పుకుని కట్టించుకున్నారు తర్వాత కూడా ఇదే సందర్భాలు పునరావృతం అవుతున్నాయి.అప్పటికి కూడా కాలేజీ వారు చెప్పిందేంటంటే మాకు గవర్నమెంట్ నుంచి రావాల్సినటువంటి స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల మేము కాలేజీలు రన్ చేయడం కూడా కష్టంగా ఉంటుంది అర్థం చేసుకోండి అని వాళ్ళు బాధ తల్లిదండ్రులకి చెప్తున్నారు. కొన్ని కాలేజీలు అయితే కఠినంగా ఒక్కొక్క సందర్భంలో అయితే "టికెట్ కొనుక్కొని సినిమా చూస్తారా? - సినిమా చూసిన తర్వాత టికెట్ కొంటారా? ఫీజు కట్టి చదువుకోండి. చదువుకున్న తర్వాత ఫీజు కట్టడం కాదు." అనే విధంగా మాట్లాడటం కూడా చాలా బాధాకరంగా ఉంది, కానీ ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ ఆధారంగానే చాలామంది తల్లిదండ్రులు ప్రభుత్వ మరియు ప్రైవేటు కాలేజీల్లో డిగ్రీ, బీటెక్ కోర్సులలో ప్రభుత్వం ఇచ్చిన భరోసాని నమ్మి పిల్లల్ని చేర్పించారు. మీరు ఇప్పుడు స్కాలర్షిప్ మంజూరు చేయకపోతే చాలా ఎక్కువ శాతం మంది తల్లిదండ్రులు కట్టే పరిస్థితుల్లో లేరు కాబట్టి ఆ యొక్క పాత స్కాలర్షిప్ (2023-24) బకాయిలు మంజూరు చేసి విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఆదుకోవలసిన పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వం పైన తప్పనిసరి అని చెప్పొచ్చు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి , విద్యాశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆయా శాఖ మంత్రులు స్కాలర్షిప్లు మంజూరు చేసే శాఖ అధికారులు ద్వారా కాలేజీ యాజమాన్యాలకు సెమిస్టర్ ఫీజులు కట్టించుకోవడానికి ఇబ్బంది పెట్టకుండా అదేవిధంగా ఏదైనా జాబ్ అవకాశాలు వచ్చి వెళ్లిపోవడానికి సంబంధించి సర్టిఫికెట్లకు ఇబ్బంది పెట్టకుండా తమ ప్రభుత్వం నుండి శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వినయ పూర్వకంగా కోరుకుంటున్నారు దీనికి సంబంధించి ప్రభుత్వం నుండి అధికారికంగా ఒక సర్క్యులర్ ని జారీ చేయాల్సిందిగా కోరుకున్నారు తద్వారా 18-3-2025 న డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్

డైరెక్టర్ గుమ్మాల గణేష్ కుమార్ పేరు మీద ఒక సర్క్యులర్ జారీ చేశారు ఆ సర్క్యులర్ కాగితం వరకే పరిమితమైంది కానీ ఎక్కువ శాతం కాలేజీలు ఈ సర్క్యులర్ ని పరిగణంలోకి తీసుకోలేదని చెప్పొచ్చు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మరలా సర్క్యులర్స్ కాకుండా అధికారికంగా స్కాలర్షిప్లు పాత బకాయిలు ప్రభుత్వం మంజూరు పై ఒక జీవో జారీ చేయాలని అదేవిధంగా ప్రభుత్వం మంజూరు చేయనటువంటి స్కాలర్షిప్ల పాత బకాయిలు కట్టాల్సిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టకండి వారికి ఏదైనా కంపెనీలో ప్లేస్మెంట్స్ వస్తే సర్టిఫికెట్లు నిలిపి వేయవద్దని కాలేజీలకు పగడ్బందీగా ఒక జీవో ని ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చి ఇటు విద్యార్థులను అటు తల్లిదండ్రులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి అనేకమంది తల్లిదండ్రులు విద్యార్థులు కోరుకుంటున్నారు.అదేవిధంగా కాలేజీ పైన వెల్ఫేర్ శాఖ అధికారులతో స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి ఇలాంటి సంఘటనలు జరుగుతున్న కళాశాల లను గుర్తించి వాటిపైన చర్యలు తీసుకోకపోతే తల్లిదండ్రులు వేలకు వేల రూపాయలు అధిక వడ్డీలకు తెచ్చి కళాశాలలు కట్టలేక అటు పిల్లలు కళ్ళల్లో బాధ చూడలేక ఏమైపోతారో అనే సందర్భాలు కూడా ఆంధ్రప్రదేశ్లో కోకొల్లలు అనే చెప్పొచ్చు కాబట్టి ప్రభుత్వం సత్వరమే ఈ స్కాలర్షిప్ బకాయిలు కి సంబంధించి ఒక సమగ్రమైన నిర్ణయం తీసుకోవాలి అని తల్లిదండ్రులు విద్యార్థులు ప్రజలు కోరుకుంటున్నారు. సంక్షేమ పథకాలు ఇచ్చిన ఇవ్వకపోయినా ప్రజలకి విద్యా ఆరోగ్యం ప్రభుత్వం కల్పిస్తుందని భరోసా తోనే ప్రజలు బ్రతుకుతున్నారు. ఆ భరోసాని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరుస్తుందని ఇటు తల్లిదండ్రులకు అటు విద్యార్థులకు బాసటగా నిలుస్తుందని తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో నిబద్ధతతో ఉన్నారని చెప్పొచ్చు. మరి ప్రభుత్వం ఈ విషయం పైన ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.



GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF TECHNICAL EDUCATION

OFFICE OF THE
DIRECTOR OF TECHNICAL EDUCATION
ANDHRA PRADESH :: MANGALAGIRI

Cir. Memo. No: EHE02-16021/28/2025-E SEC-CTE 18-03-2025

**Sub:** Technical Education - E-Section - Reimbursement of Tuition Fees (RTF) Instructions to all Engineering, MBA, MCA and Pharmacy institutions affiliated to Universities concerned - Not to pressurize the students for fee payments - Reg.

**Ref:** Circular Memo. No: 2752243/HE-EC/2025, Dated: 12-03-2025 of Higher Education (EC) Department, Andhra Pradesh.

***

It is informed that, vide reference cited, the Government has instructed all Universities under the administrative control of Higher Education Department that *"the directives of the Government are strictly implemented in all the affiliated institutions under their jurisdiction. It should be ensured that no student eligible for fee reimbursement shall be subjected to any form of pressure regarding fee payments. Any violation of these instructions should be viewed seriously and initiate strict action on erring institutions"*.

Hence, the Registrars of all Universities in the State are hereby requested to instruct the Principals / Managements of all affiliated Engineering, MBA, MCA and Pharmacy institutions to strictly comply with the directives of the Government in this regard and no student eligible for fee reimbursement shall not be pressurized for fee payments.

DIRECTOR

Digitally signed by GUMMALA GANESH KUMAR
Date: 18-03-2025 22:09:57

To
The Registrars of all Universities in the State.
Copy to
The Principal Secretary to Government, Higher Education Department, AP.
The Principals / Managements of Engineering, MBA, MCA and Pharmacy institutions.






**కొమ్మోజు రమేష్**
చీఫ్ ఎడిటర్, పవర్ ఆఫ్ ఆర్.టి.ఐ
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వేల్పుల వీధి
అనకాపల్లి 531001 - ఫోన్: 9030387776

# భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం 2006

భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల ప్రాధికార సంస్థ (FSSAI) 2006లో ఆహార భద్రత మరియు ప్రమాణాల కింద స్థాపించబడింది, ఇది వివిధ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో ఆహార సంబంధిత సమస్యలను ఇప్పటివరకు నిర్వహించిన వివిధ చట్టాలు & ఆదేశాలను ఏకీకృతం చేస్తుంది. ఆహార వస్తువులకు శాస్త్రీయ ఆధారిత ప్రమాణాలను నిర్దేశించడానికి మరియు మానవ వినియోగానికి సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారం లభ్యతను నిర్ధారించడానికి వాటి తయారీ, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు దిగుమతిని నియంత్రించడానికి FSSAI సృష్టించబడింది.

ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 యొక్క ముఖ్యాంశాలు

- ఆహార కల్తీ నిరోధక చట్టం, 1954, పండ్ల ఉత్పత్తుల ఆర్డర్, 1955, మాంసం ఆహార ఉత్పత్తుల ఆర్డర్, 1973 వంటి వివిధ కేంద్ర చట్టాలు,
- 1947 నాటి కూరగాయల నూనె ఉత్పత్తులు (నియంత్రణ) ఆర్డర్, 1988, తినదగిన నూనెల ప్యాకేజింగ్ (నియంత్రణ) ఆర్డర్, 1988, సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టెడ్ ఆయిల్, డీ-ఆయిల్డ్ మీల్ మరియు తినదగిన పిండి (నియంత్రణ) ఆర్డర్, 1967, పాలు మరియు పాల ఉత్పత్తుల ఆర్డర్, 1992 మొదలైనవి FSS చట్టం, 2006 ప్రారంభమైన తర్వాత రద్దు చేయబడతాయి.

బహుళ స్థాయి, బహుళ-విభాగ నియంత్రణ నుండి ఒకే లైన్ ఆఫ్ కమాండ్‌కు మారడం ద్వారా ఆహార భద్రత మరియు ప్రమాణాలకు సంబంధించిన అన్ని విషయాలకు ఒకే రిఫరెన్స్ పాయింట్‌ను ఏర్పాటు చేయడం కూడా ఈ చట్టం లక్ష్యం. ఈ చట్టం ఢిల్లీలో




ప్రధాన కార్యాలయంతో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అనే స్వతంత్ర చట్టబద్ధమైన అథారిటీని ఏర్పాటు చేస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) మరియు రాష్ట్ర ఆహార భద్రతా అధికారులు చట్టంలోని వివిధ నిబంధనలను అమలు చేయాలి.

అథారిటీ స్థాపన

భారత ప్రభుత్వ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ FSSAI అమలుకు పరిపాలనా మంత్రిత్వ శాఖ. భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల అథారిటీ (FSSAI) చైర్‌పర్సన్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను భారత ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. చైర్‌పర్సన్ భారత ప్రభుత్వ కార్యదర్శి హోదాలో ఉంటారు.

FSS చట్టం, 2006 ద్వారా FSSAI కింది విధులను నిర్వహించడానికి తప్పనిసరి చేయబడింది:

- ఆహార వస్తువులకు సంబంధించి ప్రమాణాలు మరియు మార్గదర్శకాలను రూపొందించడానికి నిబంధనలను రూపొందించడం మరియు ఆ విధంగా తెలియజేయబడిన వివిధ ప్రమాణాలను అమలు చేయడానికి తగిన వ్యవస్థను పేర్కొనడం.
- ఆహార వ్యాపారాల కోసం ఆహార భద్రతా నిర్వహణ వ్యవస్థ ధృవీకరణలో నిమగ్నమైన ధృవీకరణ సంస్థల గుర్తింపు కోసం యంత్రాంగాలు మరియు మార్గదర్శకాలను రూపొందించడం.
- ప్రయోగశాలల గుర్తింపు మరియు గుర్తింపు పొందిన ప్రయోగశాలల నోటిఫికేషన్ కోసం విధానం మరియు మార్గదర్శకాలను రూపొందించడం.
- ఆహార భద్రత మరియు పోషకాహారానికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న రంగాలలో విధానం మరియు నియమాలను రూపొందించే విషయాలలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు శాస్త్రీయ సలహా మరియు సాంకేతిక మద్దతు అందించడం.

ఆహార వినియోగం, జీవసంబంధమైన ప్రమాదాల సంభవం మరియు ప్రాబల్యం, ఆహారంలోని కలుషితాలు, వివిధ రకాల అవశేషాలు, ఆహార ఉత్పత్తులలోని కలుషితాలు, ఉద్భవిస్తున్న ప్రమాదాల గుర్తింపు మరియు వేగవంతమైన హెచ్చరిక వ్యవస్థను ప్రవేశపెట్టడం గురించి డేటాను సేకరించి క్రోడీకరించండి.

- దేశవ్యాప్తంగా సమాచార నెట్‌వర్క్‌ను సృష్టించడం, తద్వారా ప్రజలు, వినియోగదారులు, పంచాయతీలు మొదలైన వారు ఆహార భద్రత మరియు ఆందోళనకరమైన సమస్యల గురించి వేగవంతమైన, నమ్మదగిన మరియు నిష్పాక్షికమైన సమాచారాన్ని అందుకుంటారు.









- ఆహార వ్యాపారాలలో పాల్గొన్న లేదా పాల్గొనాలనుకునే వ్యక్తులకు శిక్షణా కార్యక్రమాలను అందించండి.
- ఆహారం, శానిటరీ మరియు ఫైటో-శానిటరీ ప్రమాణాలకు సంబంధించిన అంతర్జాతీయ సాంకేతిక ప్రమాణాల అభివృద్ధికి తోడ్పడండి.
- ఆహార భద్రత మరియు ఆహార ప్రమాణాల గురించి సాధారణ అవగాహనను ప్రోత్సహించండి.

## నిలోఫర్ ఆసుపత్రి వైద్యుల ఘనత.. సూదితో పొడకుండానే రక్త పరీక్ష!




- ఏఐ ఆధారిత పీపీజీ టెక్నాలజీతో కొత్త పరికరం
- నిమిషంలోపే ముఖం స్కాన్ చేసి రిపోర్టులు
- బీపీ, ఆక్సిజన్, హిమోగ్లోబిన్ వంటివి గుర్తింపు
- వెయ్యి మంది పిల్లలపై రెండు నెలల పాటు ప్రయోగం
- అమృత్ స్వస్థ్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు

హైదరాబాద్‌లోని ప్రఖ్యాత నిలోఫర్ ఆసుపత్రి వైద్యరంగంలో ఓ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఇకపై సూదితో పొడిచి రక్తం తీయాల్సిన అవసరం లేకుండా కేవలం ముఖాన్ని స్కాన్ చేయడం ద్వారా నిమిషంలోపే కీలకమైన ఆరోగ్య వివరాలు రక్తపోటు(బీపీ), ఆక్సిజన్(ఎస్‌పీ02) హార్ట్ బీట్, రెస్పిరేషన్(శ్వాసక్రియ), హెచ్ఆర్‌వీ, ఒత్తిడి స్థాయులు, హిమోగ్లోబిన్, పల్స్ రెస్పిరేటరీ కోషెంట్, సింపథిటిక్, పారాసింపథిటిక్ యాక్టివిటీ వంటి తెలుసుకునే అత్యాధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. దేశంలోనే తొలిసారిగా ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ వినూత్న ఏఐ ఆధారిత డయాగ్నొస్టిక్ (ఫొటో ప్లెథిస్మోగ్రఫీ - పీపీజీ) సాధనాన్ని ప్రవేశపెట్టారు

## ఆర్మీకి 5 నెలల జీతం విరాళంగా ప్రకటించిన టీడీపీ మహిళా ఎమ్మెల్యే





- ఆర్మీకి ఐదు నెలల వేతనాన్ని విరాళంగా ప్రకటించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
- ఆళ్లగడ్డలో దేశ సైనికులకు సంఘీభావంగా తిరంగా రన్ నిర్వహణ
- ఆళ్లగడ్డలో పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన

తెలుగుదేశం పార్టీ మహిళా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తన ఐదు నెలల వేతనాన్ని ఆర్మీకి విరాళంగా ప్రకటించి దేశభక్తిని చాటుకున్నారు. దేశ సైనికులకు సంఘీభావంగా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే అఖిలప్రియ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ యుద్ధంలో అమరుడైన తెలుగు జవాన్ మురళి నాయక్‌కు అఖిలప్రియ నివాళులర్పించారు.

## ఏపీలో గర్భిణీ స్త్రీలకు శుభవార్త..
## ఎన్టీఆర్ బేబీ కిట్లు పథకం తిరిగి పునరుద్ధరణ

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Health & Family Welfare – Reintroducing the program of delivery of baby kit for care giving to the new born - Supply of NTR Baby Kits to the mothers who delivered in Public Health facilities in Andhra Pradesh – Orders – Issued.

**HEALTH MEDICAL AND FAMILY WELFARE (E2) DEPARTMENT**

**G.O.MS.No. 61** **Dated: 19-05-2025**

**Read:**

From the Commissioner of H&FW, A.P., Mangalagiri e.file No.2565008.

**ORDER:**

In the circumstances reported by the Commissioner of Health & Family Welfare & MD NHM, A.P., Mangalagiri, Guntur District in the reference read above, Government after careful examination, hereby reintroduce the program of delivery of baby kit for care giving to the new born and sanction for an amount of Rs.51,14,77,500/- (Rupees Fifty One Crores, Fourteen Lakhs, Seventy Seven Thousand, Five Hundred only) @ **Rs.1410/-** per unit of NTR baby kit towards supply of the following items in NTR Baby Kits to the mothers who delivered in Public Health facilities in Andhra Pradesh:

| Sl. No. | Material | Items (in Nos) |
|---|---|---|
| 1 | Baby bed with attached Mosquito protecting Net | 1 |
| 2 | Baby Mackintosh | 1 |
| 3 | Baby Dress | 2 |
| 4 | Baby Towels | 2 |
| 5 | Baby Nappy, Washable | 6 |
| 6 | Baby Powder 200 gms (Johnson) | 1 |
| 7 | Beby Shampoo 100 ml (Johnson) | 1 |
| 8 | Baby Oil 200 ml (Johnson) | 1 |
| 9 | Baby Soap (Johnson) | 2 |
| 10 | Baby Soap Box | 1 |
| 11 | Baby Rattle Toy | 1 |
| | | |
| | Total Items | 19 |

2. The Commissioner of Health & Family Welfare & MD, NHM, A.P., Mangalagiri, Guntur District shall take necessary action in the matter, accordingly.

3. This order issues with the concurrence of Finance (FMU.HM&FW) Department vide their U.O.No.FIN01-FMU0PC(HMF1)/523/2025-FMU-HMFW (Computer No.2756611) Dated: 15.05.2025.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**M T KRISHNA BABU**
**SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT**

51 కోట్ల 14 లక్షల 77 వేలు నిధులు విడుదల. ఒక్కో కిట్ కు 1410/- ఖర్చు పెట్టనున్న ప్రభుత్వం

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ బేబీ కిట్ పేరుతో ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవం అయిన తల్లులకు కిట్లు అందించనున్నారు. 2016లో ఈ ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం ప్రారంభించారు. అయితే 2019 తరువాత బేబీ కిట్ పథకం ఆగిపోయింది.

### బేబీ కిట్ పథకంలో ఏమేమి ఉంటాయి..

బేబీ కిట్‌లో దోమతెర, దుప్పటి, స్లీపింగ్ బెట్, యాంటీసెప్టిక్ లోషన్‌తో పాటుగా నాప్‌కిన్, డైపర్లు, షాంపూ వంటి 11 రకాల సామాగ్రి ఉంటుంది. ఈ కిట్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లులకు, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలో ఉచితంగా అందజేస్తారు

## త్వరలో తిరుపతిలో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్



తిరుపతి :తిరుపతి అసాధారణంగా ముఖ్యమైనది విష్ణువు అవతారమైన వెంకటేశ్వరుడికి అంకితం చేయబడిన తిరుమల వెంకటేశ్వర ఆలయం ఉండటం వల్ల ఇది ఒక ప్రధాన హిందూ తీర్థయాత్ర స్థలం.. కలియుగం (ప్రస్తుత యుగం) సమయంలో విష్ణువు ప్రత్యక్షమయ్యాడని నమ్మే పవిత్ర ప్రదేశంగా ఇది పరిగణించబడుతుంది మరియు దీనిని "భూలోక వైకుంఠం" (భూమిపై విష్ణువు నివాసం) అని కూడా పిలుస్తారు. తిరుపతి ఒక తీర్థయాత్ర స్థలంగా మరియు రవాణా కేంద్రంగా దాని పాత్ర కారణంగా ఈ ప్రాంతంలోని ఇతర ప్రధాన నగరాలు మరియు ప్రదేశాలకు అనుసంధానించే అనేక ముఖ్యమైన బస్సు మార్గాలు ఏర్పడ్డాయి తిరుమలకు వచ్చే భక్తులకు అనేక వసతులు ఒకే చోట లభించేలా తిరుపతిలో ప్రస్తుతమున్న బస్టాండ్ స్థానంలో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్లో బస్టాండ్, దానిపై 10 అంతస్తుల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు, తదితరాలకు కేటాయించేలా నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేశారు

# ఆర్టీఐ కార్యకర్త అంజలికి అంతర్జాతీయ గుర్తింపు




వాషింగ్టన్: భారత్ లోని సమాచార హక్కు ఉద్యమంపై గత రెండు దశాబ్దాలతో పోరాడుతూ వ్యవస్థలలో పారదర్శకత జవాబు దారీతనం కోసం కృషి కృషి చేస్తున్న సామాజిక కార్యకర్త అంజలి భరద్వాజకు అంతర్జాతీయ అవార్డు లభించింది.అగ్రరాజ్యం అమెరికాలోని జో బైడెన్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక ఛాంపియన్స్ అవార్డుకి ఆమె ఎంపికయ్యారు. అంజలి భరద్వాజ తో పాటు మరో 12 మంది ఈ అవార్డును అందుకున్నారు. ప్రపంచంలోనే వివిధ దేశాల్లో వ్యవస్థల్ని దారిలో పెట్టటానికి అవినీతి వ్యతిరేక పోరాటంలో వ్యక్తిగతంగా భాగ్యస్వాములు అవుతూ అలుపెరుగని కృషి చేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడానికి ఈ అవార్డును ప్రవేశపెట్టినట్టు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి టోనీ బ్లింకేన్ చెప్పారు. అంతర్జాతీయంగా వచ్చే ఇలాంటి గుర్తింపులు తాను చేస్తున్న ఉద్యమానికి స్ఫూర్తినిస్తాయని అమెరికా అవార్డు ఎంపికైన అంజలి భరద్వాజ్ ఆనంద వ్యక్తం చేశారు.

అంజలి భరద్వాజ్ (జననం 1973) పారదర్శకత మరియు జవాబుదారీతనం అంశాలపై పనిచేస్తున్న ఒక భారతీయ సామాజిక కార్యకర్త. ఆమె నేషనల్ క్యాంపెయిన్ ఫర్ పీపుల్స్ రైట్ టు ఇన్ఫర్మేషన్ కు సహ-కన్వీనర్ మరియు సతర్క్ నాగ్రిక్ సంగథన్ వ్యవస్థాపక సభ్యురాలు.

సేకరణ : పవర్ ఆఫ్ ఆర్టీఐ

# కొమ్మోజు రమేష్ కు మాజీ రాష్ట్రపతి బ్రహ్మశ్రీ "జ్ఞాని జైల్ సింగ్ అవార్డు"



అనకాపల్లి పవర్ ఆఫ్ ఆర్టీఐ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ కొమ్మోజు రమేష్ 2010 నుండి సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఈ చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు ఈ చట్టం యొక్క విధివిధానాలను ఈ చట్టాన్ని ఎలా ఉపయోగించాలి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పారదర్శకమైన ప్రభుత్వం నడవడానికి గాను ఈ సమాచార హక్కు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చి కరపత్రాల ద్వారా సమాచార హక్కు చట్టాన్ని విశాఖ ఉమ్మడి జిల్లాలో అనేక గ్రామాల్లో ఆకర్ష రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా మరియు ఆకర్ష ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాచార హక్కు చట్టం కరపత్రాలను మరియు దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందజేస్తూ ఈ యొక్క చట్టాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రముఖ పాత్ర వహించినందుకుగాను సామాజిక సేవలో, సమాచార హక్కు చట్టం విభాగంలో సేవలు అందిస్తున్నందుకు మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్సింగ్ జాతీయ స్మారక పురస్కారాన్ని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అందజేశారు. వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే, ఏపీజేయూ 5 వసంతాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు), ఆధ్వర్యంలో భారతదేశంలో మొదటి సారిగా జాతీయస్థాయి పురస్కారాల బహుకరణ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎం.డి షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని కొమ్మోజు రమేష్ కి అవార్డు అందజేసి సత్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఈ మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ పురస్కారం తన స్థాయిని మరింతగా పెంచిందని, ఈ యొక్క జాతీయ పురస్కారం భవిష్యత్తు కార్యక్రమాలకు నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# రాజ్యాంగం మరియు చట్టం మధ్య ప్రధాన వ్యత్యాసం:

సాధారణంగా, రాజ్యాంగ చట్టం అనేది ఒక నిర్దిష్ట అధికార పరిధిలోని అన్ని చట్టాలకు పునాది. ఇది ప్రభుత్వ అధికారం మరియు అధికారాన్ని, అలాగే పరిమితులు మరియు హక్కుల మంజూరును ఏర్పాటు చేస్తుంది. యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగం ప్రభుత్వ వ్యవస్థను స్థాపించింది మరియు చట్టానికి ప్రాథమిక వనరుగా పనిచేస్తుంది. భారత రాజ్యాంగంలోని 13 ప్రధాన లక్షణాలు, భారత రాజ్యాంగం యొక్క చారిత్రక నేపథ్యం, నేర్చుకోవడం మంచిది

**రాజ్యాంగం**

1. రాజ్యాంగం దేశానికి అత్యున్నత చట్టం.
2. ఒక దేశాన్ని ఎలా పరిపాలించాలో నిర్దేశించే ప్రాథమిక చట్టాల సముదాయమే రాజ్యాంగం.
3. రాజ్యాంగం లేని ప్రభుత్వం అంటే అధికారం లేని ప్రభుత్వం అని థామస్ పైన్ అన్నారు.
4. రాజ్యాంగం సమాజం యొక్క ప్రాథమిక సూత్రాలను అందిస్తుంది
5. రాజ్యాంగం పౌర హక్కులు మరియు పౌర స్వేచ్ఛలకు హామీ ఇస్తుంది.
6. రాజ్యాంగం శాసన, న్యాయ, కార్యనిర్వాహక శాఖల అధికారాలను, అధికారాలను స్పష్టంగా నిర్వచిస్తుంది.
7. రాజ్యాంగం అనేది ప్రభుత్వ వ్యవస్థను స్థాపించే ప్రాథమిక చట్టం, ప్రభుత్వ సార్వభౌమ అధికారాల పరిధిని నిర్వచిస్తుంది.
8. ఒక దేశం ఎలా వ్యవస్థీకృతంగా ఉండాలో రాజ్యాంగం మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది.
9. రాజ్యాంగం ఒక జాతికి చిహ్నంగా పనిచేస్తుంది

**చట్టం**

1. ప్రవర్తనను నియంత్రించడానికి సామాజిక లేదా ప్రభుత్వ సంస్థల ద్వారా సృష్టించబడిన మరియు అమలు చేయబడిన నియమాల వ్యవస్థగా చట్టాన్ని సాధారణంగా అర్థం చేసుకుంటారు.
2. చట్టానికి ఖచ్చితమైన నిర్వచనం లేదు.
3. "చట్టం" అనే పదానికి అర్థం ఆ పదాన్ని ఉపయోగించిన సందర్భంపై ఆధారపడి ఉంటుంది.
4. రాజ్యాంగ చట్టం, పరిపాలనా చట్టం, క్రిమినల్ చట్టం, కాంట్రాక్ట్ చట్టం, ఆస్తి చట్టం, కార్మిక చట్టం, వలస చట్టం, మానవ హక్కులపై చట్టాలు, కంపెనీ చట్టం, మేధో సంపత్తి చట్టం, అంతరిక్ష చట్టం, పన్ను చట్టం, బ్యాంకింగ్ చట్టం, వినియోగదారుల చట్టం, పర్యావరణ చట్టం వంటి అనేక రకాల చట్టాలు ఉన్నాయి.
5. చట్టం అనేది ఒక దేశం తన పౌరుల చర్యలను నియంత్రించేదిగా గుర్తించే నియమాల వ్యవస్థ.
6. ఒక దేశంలోని చట్టాన్ని ఆ దేశ పాలక సంస్థలు అమలు చేస్తాయి.
7. దేశ చట్టాలు నైతికత ద్వారా ప్రభావితమవుతాయి.
8. భూమి చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులకు శిక్షలు ఉంటాయి.
9. ఉల్లంఘనకు శిక్ష రకం మరియు శిక్ష వ్యవధి దేశ చట్టం ద్వారా ఇవ్వబడుతుంది.
10. ఒక దేశంలోని ప్రధాన చట్ట సంస్థలు కోర్టులు, పార్లమెంట్, పోలీసులు, సైన్యం, న్యాయ వృత్తి, అధికార సంస్థ మరియు పౌర సమాజం.

# అలిఖిత రాజ్యాంగం మరియు లిఖిత రాజ్యాంగం మధ్య తేడాలు


ఒక దేశంలో పాలనకు ప్రాతిపదికగా పనిచేసే చట్టాలు మరియు సూత్రాల వ్యవస్థను రాజ్యాంగం సూచిస్తుంది. రెండు రకాల రాజ్యాంగాలు ఉన్నాయి. ఒక రాజ్యాంగాన్ని క్రమపద్ధతిలో, జాగ్రత్తగా రాసి, ఒకే పత్రంలో పొందుపరిచిన దానిని లిఖిత రాజ్యాంగం అంటారు.అలిఖిత రాజ్యాంగం అంటే రాజ్యాంగంలోని ఎటువంటి నిబంధనలు లేదా చట్టాలు లిఖితపూర్వకంగా పేర్కొనబడకుండా, ఒకే పుస్తకంలో పొందుపరచబడనప్పటికీ వాటిని డాక్యుమెంట్ చేసి నమోదు చేయడం.

**<u>అలిఖిత రాజ్యాంగం</u>**

- అలిఖిత రాజ్యాంగం అంటే నిర్మాణాత్మక పద్ధతిలో క్రోడీకరించబడని రాజ్యాంగాన్ని సూచిస్తుంది.
- అలిఖిత రాజ్యాంగం చాలా కాలం పాటు పరిణామం చెందుతూ ఉంటుంది, కాలక్రమేణా కొత్త చట్టాలు మరియు మార్గదర్శకాలు జోడించబడతాయి.
- దృఢమైన, సౌకర్యవంతమైన లేదా రెండూ
- అలిఖిత రాజ్యాంగం ఉన్న దేశంలో పార్లమెంటు అత్యున్నతమైనది.
- న్యాయవ్యవస్థకు పరిమిత అధికారాలు ఉన్నాయి.
- మాగ్నా కార్టాను అలిఖిత రాజ్యాంగం యొక్క తొలి రూపంగా పరిగణించవచ్చు. ఇది ఇంగ్లాండ్ రాజు జాన్ 1215 జూన్ 15న సంతకం చేసిన హక్కుల చార్టర్. ఈ చార్టర్ ప్రభువుల హక్కులను కిరీటం జోక్యం నుండి కాపాడుతుందని హామీ ఇచ్చింది. మాగ్నా కార్టర్ చివరికి యునైటెడ్ కింగ్‌డమ్ యొక్క అలిఖిత రాజ్యాంగంగా పరిణామం చెందింది.
- యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్), న్యూజిలాండ్ మరియు ఇజ్రాయెల్ వంటి దేశాలు క్రోడీకరించబడని లేదా 'లిఖిత' రాజ్యాంగాన్ని కలిగి ఉన్నాయి.

**<u>లిఖిత రాజ్యాంగం</u>**

- లిఖిత రాజ్యాంగం అంటే నిర్మాణాత్మకమైన మరియు సమగ్రమైన పద్ధతిలో క్రోడీకరించబడిన మరియు సంకలనం చేయబడిన రాజ్యాంగాన్ని సూచిస్తుంది.
- లిఖిత రాజ్యాంగాలను దశలవారీగా సరిగ్గా రూపొందించి, సంకలనం చేశారు, తదుపరి మార్పులు దాదాపు తక్షణమే జోడించబడతాయి.
- అయితే, ఎక్కువగా అనువైనది, లిఖిత రాజ్యాంగం కూడా దృఢంగా ఉండే సందర్భాలు ఉండవచ్చు.
- రాజ్యాంగం అత్యున్నతమైనది.
- రాజ్యాంగ ఆధిపత్యాన్ని నిర్ధారించడానికి న్యాయవ్యవస్థకు మరిన్ని అధికారాలు ఉన్నాయి.
- అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం ఇప్పటికీ అమలులో ఉన్న పురాతన లిఖిత రాజ్యాంగంగా పరిగణించబడుతుంది. దీనిని సెప్టెంబర్ 17, 1787న రూపొందించారు, జూన్ 21, 1788న ఆమోదించారు మరియు మార్చి 4, 1789న అమలులోకి వచ్చారు. యునైటెడ్ స్టేట్స్ వ్యవస్థాపక పితామహులలో ఒకరైన జేమ్స్ మాడిసన్ రాజ్యాంగ నమూనాను రూపొందించిన పత్రాన్ని రాశారు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పొడవైన లిఖిత రాజ్యాంగం. రాజ్యాంగం యొక్క అసలు వచనంలో 22 భాగాలు మరియు ఎనిమిది షెడ్యూల్‌లలో 395 వ్యాసాలు ఉన్నాయి. మరోవైపు, మొనాకో రాజ్యాంగం 3,814 పదాలతో అతి చిన్న లిఖిత రాజ్యాంగం.



# అనకాపల్లిలో చిన్నారి రోహిత కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులు



అనకాపల్లిలో చిన్నారి రోహిత కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులు అనకాపల్లి జిల్లా పట్టణంలో లోక వారి వీధిలో నివాసం ఉంటున్న కొల్లు లలిత భర్త బీసెట్టి హరీష్ చిన్న కుమార్తె రోహిత 14వ తేదీన కనబడటం లేదని అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు వెంటనే అనకాపల్లి జిల్లా పోలీసులు అప్రమత్తమై పాప కోసం ఆరు బృందాలుగా ఏర్పడి పాప కోసం గాలింపు చర్యలు చేపట్టారు ఈ చర్యలలో భాగంగా పాపని నివాసం ఉంటున్న ఇంటిని చుట్టుపక్కల మరియు అనకాపల్లిలో ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలను విస్తృతంగా తనిఖీలు చెయ్యగా ఓ మహిళ బాలికను అనకాపల్లి పెరుగు బజార్ సెంటర్లోని ఆర్టీసీ బస్సులో తీసుకొని వెళుతుందని గమనించారు దీనిని క్షుణ్ణంగా పరిశీలించగా పోలీసులు అప్రమత్తమై నిందితురాలు టోటోని లక్ష్మీ గా గుర్తించారు ఈ నిందితురాలు గాజువాకలో నివాసం ఉంటున్నట్టు తనిఖీల్లో బయటపడింది పోలీసులు అనకాపల్లిలో గాలిస్తుండగా నిందితురాలు లక్ష్మీ ఆమె భర్త అప్పలస్వామి బొలెరో వాహనంలో బోనాల దేవి అనే వ్యక్తిని కలవడానికి అనకాపల్లి వస్తుండగా జలగల మధు దగ్గర అరెస్టు చేశారు ఈ నేపథ్యంలో శనివారం అనకాపల్లి ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితురాలు లక్ష్మీ ఆమె భర్త అప్పలస్వామి ఈ సంఘటనకి తామే కారణమని అంగీకరించారని పేర్కొన్నారు గతంలో ఈమెపై కొన్ని కేసులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు ఈ పాపను పట్టుకోవడంలో గాజువాక పోలీసులు అనకాపల్లి పోలీసులు శ్రద్ధ చూపారని పేర్కొన్నారు అనంతరం పాపను వారి తల్లిదండ్రులకు అప్పగించారు అలాగే తల్లిదండ్రులు పరిసర ప్రాంతాల్లో తమ పిల్లలు ఆడుకునే సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు ఈ కేసును చేదించిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు నగదు బహుమతి అందజేశారు

# అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయంరూ.1,55,04,639 !



**సత్యనారాయణో విష్ణుర్వాంచి తార్థ ఫలప్రదః**
**తస్యత్వం పూజనం విప్ర కురుష్వ వ్రతముత్తమం**
**యత్కృత్వా సర్వ దుఃఖేభ్యో ముక్తోభవతి మానవః**

శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి హుండీల ద్వారా 26రోజులకు గాను రూ.1,55,04,639 ఆదాయం వచ్చింది. హుండీల ఆదాయం బుధవారం లెక్కించారు. ఈ కానుకల్లో నగదు రూ.1,46,96,779, చిల్లర నాణేలు రూ.8,07,860 వచ్చాయని చైర్మన్ రోహిత్, ఈఓ సుబ్బారావు తెలిపారు. బంగారం 48గ్రాములు, వెండి 730గ్రాములు వచ్చినట్లు చెప్పారు. రోజుకి సరాసరి రూ. 5,96,332 హుండీ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.



**నమో వాఙ్మసే సాతీత రూపా యమిత శక్తయే**
**ఆది మధ్యాంతహీనాయ నిర్గుణాయ గుణాత్మనే**
**సర్వాషా మాదిభూతాయ భక్తనామార్తి నాసినే!!**

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గం మొబైల్ నంబర్లు , ఈమెయిల్స్

**నారా చంద్రబాబు నాయుడు - ముఖ్యమంత్రి**
మొబైల్ : 99635-10004 , 97057-10004

**కొణిదెల పవన్ కళ్యాణ్ , ఉప ముఖ్యమంత్రి**:
మొబైల్ : 93813-09696
పవన్.కె 786 @gmail.com

**నారా లోకేష్**
మొబైల్ : 0863-2499999
lokeshnara@gmail.com

**కింజరాపు అచ్చెన్నాయుడు**
మొబైల్ : 94401- 96777
katchannaidu@gmail.com

**కొల్లు రవీంద్ర**
మొబైల్ : 99851-22254
kolluravindra@gmail.com

**నాదెండ్ల మనోహర్**
మొబైల్ : 98490-00006
నాదేందలమనోహర్@gmail.com

**పొంగూరు నారాయణ**
మొబైల్ : 98481-72501
నారాయణపొంగూరు@http://gmail.com

**వంగలపూడి అనిత**
మొబైల్ : 80994-88888 , 90955-48888
anithavangalapudi@http://gmail.com

**సత్యకుమార్ యాదవ్**
మొబైల్ : 98105-09999 , 74829-99999
satyaosd@gmail.com

**నిమ్మల రామానాయుడు**
మొబైల్ : 92477-31129
రామనైదునిమ్మల@gmail.com

**టీజీ భారత్**
మొబైల్ : 98483-59999
tgbharath@hotmail.com

**ఎస్ సవిత**
మొబైల్ : 94406-10201 , 83091-70485
సవితహ్ప్పా 1 @gmail.com

**ఎన్.ఎం.డి.ఫరూక్**
మొబైల్ : 98496-99920
మంత్రి farook@gmail.com

**ఆనం రామనారాయణరెడ్డి**
మొబైల్ : 98490- 48855 , 94412-20555
అనన్మ్రామనారాయణరెడ్డి 139 @gmail.com

**పయ్యావుల కేశవ్**
మొబైల్ : 98480-32984
payyavulakeshav@gmail.com

**అనగాని సత్య ప్రసాద్**
మొబైల్ : 99120-77777 , 96764-47777
అనగనిమ్లా@హాట్ మెయిల్.కామ్

**కొలుసు పార్థసారధి**
మొబైల్ : 98483-04112 , 96983-59999
నితిన్కృష్ణ 1811 @gmail.com

**డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**
మొబైల్ : 98491-94903
డాక్టర్ స్వామిడోలా@http://gmail.com

**గొట్టిపాటి రవి కుమార్**
మొబైల్ : 98485-25717
gravikumarmlaaaddanki@gmail.com

**కందుల దుర్గేష్**
మొబైల్ : 91128-99999

**గుమ్మడి సంధ్యారాణి**
మొబైల్ : 94916-99633
sandhyatdp@gmail.com

**బీసీ జనార్ధనరెడ్డి**
మొబైల్ : 94944-94944 , 94410- 43333
bcjreddy 2 @gmail.com

**వాసంశెట్టి సుభాష్**
మొబైల్ : 95344-44999
subashforrcp@gmail.com

**కొండపల్లి శ్రీనివాస్**
మొబైల్ : 91771-1234

# యుగాంతానికి కౌంట్ డౌన్ స్టార్ట్ ..హెచ్చరించిన శాస్త్రవేత్తలు

**భూమి వైపు ఓ భారీ గ్రహశకలం దూసుకొస్తున్న నేపథ్యంలో జరుగుతున్నచర్చ ఇదే.**



యుగాంతానికి కౌంట్ డౌన్ స్టార్ట్ ..హెచ్చరించిన శాస్త్రవేత్తలు.యుగాంతానికి డేట్ ఫిక్స్ అయిందా? ప్రపంచం అంతరించేందుకు ఆల్రెడీ కౌంట్ డౌన్ మొదలైందా? భూమి వైపు ఓ భారీ గ్రహశకలం దూసుకొస్తున్న నేపథ్యంలో జరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా జరుగుతూన్న చర్చ ఇదే. కొంతమంది సైంటిస్టులు కూడా యుగాంతం జరిగే చాన్స్ ఉందని స్పష్టం చేస్తున్నారు. భూమి వైపు 2003H4 అనే గ్రహశకలం అత్యంత వేగంగా దూసుకువస్తోంది . ఎంతలా అంటే ఆ గ్రహశకలం చిన్న డ్యాష్ కనుక ఇస్తే భూమి తునాతునకలు అయ్యే రేంజ్ లో వచ్చేస్తోంది. 100అంతస్తుల భవనం అంత ఎత్తు ఉండటంతోపాటు గంటకు 50వేల కిలోమీటర్ల వేగంతో ఈ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోంది. అయితే ,అంతపెద్ద గ్రహశకలం భూమివైపు రావడానికి మరెంతో దూరం లేదు. మే 24న భూమిని సమీపించనుందని సైంటిస్టులు తేల్చేశారు. సాయంత్రం 4గంటల7 నిమిషాల సమయంలో భూమికి పెను ప్రమాదం ఉండొచ్చునని చెప్పారు.



అయితే, 2003H4 అనే గ్రహశకలం మే24న భూమికి అత్యంత సమీపంగా వెళ్తుందని , కాకపోతే ఆ భూమిని ఢీకొట్టే అవకాశం లేదని నాసా చెబుతోంది. భూమి సమీపించే సమయంలో ఆకాశం మరింత ప్రకాశవంతంగా మెరుస్తుందని వెల్లడించింది. అయితే, ప్రమాదం జరగదని కూడా చెప్పలేమని అంటున్నారు సైంటిస్టులు. భూమికి అత్యంత సమీపంగా వచ్చిన నేపథ్యంలో భూమ్యాక్షరణ వలన ఆ గ్రహశకలం గతి మారి, భూమిని ఢీకొట్టే అవకాశాన్ని కొట్టిపారయలేమని చెబుతున్నారు. అందుకే మే 24న సాయంత్రం అలర్ట్ గా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# పార్క్ స్థలంలో జేసీ బంగ్లా ప్లాన్ లేకుండానే నిర్మాణం - ఆర్భాటంగా గృహ ప్రవేశం



అనకాపల్లి పార్కు స్థలంలో ఇల్లు కట్టవచ్చా? కట్టుకోవచ్చా? ఏమిటిది... కట్టి చూపించేశారు అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి. ఈమె భర్త ఈపీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీ తేజ్. వీరిద్దరూ ఐఏఎస్. ఇద్దరు ఐఏఎస్లు తలుచుకుంటే ఎటువంటి ప్లాన్ లేకుండా ఇంద్ర భవనాన్ని నిర్మించుకోవచ్చని వీళ్ళిద్దరూ నిరూపించారు. అంతే కాదు ఇది వారి సొంత భవనం అన్నట్టు గృహప్రవేశం కూడా చేసి యజ్ఞయాగాదులను నిర్వహించారు. అందరికీ ఇది ప్రభుత్వ భవనమా? లేదా సొంత ఇళ్ల అని అనుమానమొచ్చింది. అయినా వీళ్ళు కాస్తంత కూడా మొహమాట పడలేదు. ఐఏఎస్ల మన గర్వంతో తమనెవరూ ప్రశ్నించలేరన్న ధైర్యంతో ఏకంగా వుడా లే అవుట్లోని పార్కు కోసం కేటాయించిన స్థలంలోనే ఇంటి నిర్మాణం జరిగిపోయింది.

దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ఇల్లు బిల్డింగ్ పర్మిషన్ లేకుండా నిధులు ఎలా ఖర్చు చేశారో ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్న అసలు విషయానికి వస్తే జీవీఎంసీ అనకాపల్లి జోన్-7లో అనకాపల్లి సుంకరమెట్ట జంక్షన్ నుంచి సబ్బవరం రోడ్డులో ఎస్బీఐ కాలనీ 1983లోనే వుడా ఎల్.పి.నంబరు 2/83, సర్వే నంబరు 1551,1568/6 ద్వారా ఆమోదం పొందింది. ఇందులో భాగంగా 22 సెంట్ల భూమిని పార్కు కోసం విడిచిపెట్టింది. అయితే జాయింట్ కలెక్టర్ బంగ్లా కట్టుకోవడానికి ఈ పార్కు స్థలమే అనువైనదిగా జిల్లా కలెక్టర్ భావించినట్లున్నారు. సామాన్యులెవరైనా ఇలా పార్కు స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కడితే చర్య తీసుకోవలసింది జాయింట్ కలెక్టరే. కాని తనే స్వయంగా పార్కును ఆక్రమించి ఇళ్ళు కట్టేస్తే ఇక దీనిపై ఎవరు చర్య తీసుకోగలరు? అయితే ఈ భవనానికి ఎటువంటి అనుమతులు లేకపోవడం విశేషం.

ఈ విషయాన్నే జీవీఎంసీ అనకాపల్లి జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూరిశెట్టి శేఖరు ప్రసిద్ధి ఆర్టీఐ కార్యకర్త కాండ్రేగుల వెంకటరమణ ప్రశ్నిస్తే జీవీఎంసీ సాధారణ నిధుల నుంచే ఈ భవనాన్ని నిర్మించామని, ఓ మహిళా ఐఏఎస్ అధికారి ఒత్తిడితోనే నిర్మించామని బహిరంగంగానే చెబుతున్నారు. సామాన్యుడు చిన్న బట్టి పెట్టుకోని దానికి చిన్న విద్యుత్ కనెక్షన్ ఇమ్మంటే రూల్స్ మాట్లాడే విద్యుత్ శాఖ అధికారులు ఈ ఐఏఎస్ ప్రోద్భలంతో ప్లాన్ లేకుండా కట్టిన ఇంటిం అఘామేఘాల మీద ట్రాన్స్ ఫారం పెట్టేసి విద్యుత్ కనెక్షన్లు కూడా ఇచ్చేతారు. ఇక్కడ విద్యుత్ శాఖను శాసిస్తున్నది సాక్షాత్తు ఈ ఐఏఎస్ కట్టుకున్న భర్త కావడమే ఈ అక్రమ భవనానికి విద్యుత్ కాంతులు రావడానికి కారణమైంది. ఈ అక్రమ నిర్మాణాన్ని ఈ ఐఏఎస్ లు ఇద్దరూ తమ సొంత భవనంలానే భావించారు. అందుకే ప్రభుత్వ సొమ్ముతో ఆక్రమ నిర్మాణం చేసిన ఇంట్లో మంచి ముహూర్తం చూసి గృహప్రవేశం కూడా ఈ ఐఏఎస్ దంపతులే చేశారు. సాధారణంగా ప్రభుత్వ సొమ్ముతో జరిగే నిర్మాణాలు అధికారికంగా ప్రారంభించాలి. కానీ జీవితంతం ఈ భవనంలోనే వుండాలనుకున్నారో ఏమో.




**వెలికితీసిన సమాచార హక్కు చట్టం కార్యకర్త వెంకటరమణ..**

జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పార్కు స్థలంలో జరిగిన అక్రమ నిర్మాణం బాగోతాన్ని ఆర్టీఐ చట్టాన్ని ఉపయోగించి కాండ్రేగుల వెంకటరమణ బయటకు తీశారు. 50 గజాల స్థలం ప్లాన్ లేదని సామాన్యుని ముప్పు తిప్పలు పెట్టే జీవీఎంసీ అధికారులు వెయ్యి గజాలకుపైనే ఉన్న పార్కు స్థలంలో జీవీఎంసీ నిధులతో భవనన్ని ఎలా నిర్మిస్తారు? దీన్ని జీవీఎంసీ అధికారులు దగ్గరుండి ఎలా పర్యవేక్షిస్తారు? ఈ అక్రమ కట్టడానికి విద్యుత్ శాఖ ఎలా విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేస్తుంది? ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన ఈ అక్రమ కట్టడంలో ఇద్దరు ఐఏఎస్లు తమ సొంత భవనంలా ఎలా గృహప్రవేశం చేస్తారు? భవన నిర్మాణం కోసం పరిపాలనా పరమైన సాంకేతికపరమైన అనుమతి పత్రాలు వున్నాయా? ఎంత గ్రాంటూ మంజూరు చేశారు? ప్లాన్ లేకపోయినా నిధులు ఎలా మంజూరు చేస్తారు? పని ఎప్పుడు. ప్రారంభించారు? కాంట్రాక్టర్తో ఒప్పంద పత్రాలు ఎక్కడ? టెండర్లు పిలిచారా? టెండర్ లేకుండా కాంట్రాక్టర్ని ఎలా నిర్ణయించారు? ఇప్పటివరకు కాంట్రాక్టర్కు చెల్లించిన మొత్తం ఎంత? ఇలా వెంకటరమణ ఆర్టీఐ కింద జీవీఎంసీ జిల్లా యంత్రాంగంపై ప్రశ్నల వర్షం కురిపించినా ప్రయోజనం లేకపోయింది. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటారో లేదో చూద్దాం!



# మాతా,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి
# జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**ప్రతి మరణానికి సంబంధించిన నివేదికను అందించాలి, ప్రజల నమ్మకం పొందేలా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలి**

అనకాపల్లి జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజాసర్వే, మాతాశిశుమరణాలు, వ్యాదినిరోదకటీకాలు, మలేరియా, డెంగ్యూ తదితర అంశాలపై వెద్యాదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తదుపరి సమీక్షా సమావేశానికి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు. నూతన దంపతులు, గర్భిణీ స్త్రీలు, శిశువుల రిజిస్ట్రేషను సక్రమంగా నమోదుచేయాలని తెలిపారు. హైరిస్క్ కేసులు, బరువుతక్కువగల పిండాల కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, హైరిస్కు గల కేసులను ముందుగానే ఆసుపత్రులకు తరలించి మాతాశిశు మరణాలను కంట్రోల్ చేయాలని తెలిపారు. అబార్షన్లు అధికంగా చేస్తున్న ఆసుపత్రులపై నిఘా పెట్టాలని, అబార్షన్లుకు గల కారణాలపై నివేదిక అందించాలని తెలిపారు. శిశువులకు వాక్సినేషను సకాలంలో అందించాలని సంబంధిత వివరాలను రికార్డులలో సక్రమంగా నమోదుచేయాలని తెలిపారు. గత సంవత్సరం 19781 జననాలకు గాను 133 మంది శిశువులు, మరియు 1 నుండి 5 సంవత్సరాల పిల్లలు 16 మంది మరణించారని, 15 మాతృమరణాలు సంభవించాయని, ఇకముందు మరణం సంబంవించిన ప్రతికేసుకు సంబంధించిన నివేదికలను కేసులువారీగా వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఆశ, ఎ.ఎన్.ఎం. వర్కర్లు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కువగా సిజేరియన్ నిర్వహిస్తున్న ఆసుపత్రుల వివరాలు తీసుకోవాలని తెలిపారు.

మలేరియా, డెంగ్యూ కేసుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, కేసులు నమోదైన సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషను నిదులను ఆసుపత్రులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. 104 వాహనాల ద్వారా అందిస్తున్న సేవలన్నీ ప్రజలకు సక్రమంగా అందేలా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి ఎం. శాంతిప్రభ, డిప్యూటీ డిఎంహెచ్ ఒ డా. వీరమణ, డిఐఒ డా. చంద్రశేఖర్ దేవ్, డి.పి.ఎం.ఒ. డా. ప్రశాంతి, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా వార్తలు

# సింహాచలం అప్పన్న ప్రధానార్చకుడు మృతి

### రమణాచార్యులకు ఘనంగా నివాళులు



శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ ఆలయం, సింహాచలం , భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం లో ఉన్న సింహాచలం కొండ శ్రేణిలో ఉన్న ఒక హిందూ దేవాలయం అలాంటి శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయ ప్రధానార్చకుడు (2) ఇరగవరపు రమణాచార్యులు (58) గుండెపోటుతో మరణించారు.రెండు రోజుల కిందట ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. సుమారు మూడున్నర దశాబ్దాల పాటు సింహాచలేశుని పూజాది కైంకర్యాలలో విశేష సేవలందించిన రమణాచార్యులు అకాల మరణం పట్ల సింహాచలం దేవస్థానం ఉద్యోగులతో పాటు గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 98 వార్డు పద్మావతి నగర్ లో నివాసముంటున్న రమణాచార్యుల ఇంటికి వెళ్ళి ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సింహాద్రినాథుడు కుటుంబ సభ్యులకు ధైర్యాన్నివ్వాలని పలువురు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈయనకి భార్య కుమార్తె,కుమారుడు ఉన్నారు. రమణాచార్యుల మరణం తీరని లోటని ఆలయ వైదిక పెద్దలు, అధికారులు నివాళులర్పించారు. సింహాచలం దేవస్థానం ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో లు ఎన్ ఆనంద్ కుమార్, పిల్లా శ్రీనివాస్, మాజీ దర్మ కర్తలు గంట్ల శ్రీను బాబు, సూరిబాబు, కప్ప స్తంభము నాయుడు, ప్రసాద్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. రమణాచార్యులు సేవలు వీరు కొనియాడారు.

అడవివరం స్మశాన వాటికలో అంత్య క్రియలు నిర్వహించారు..

# ఏపీలో 'వందే భారత్' డిపో రెడీ!



విజయవాడ :దేశంలోనే రెండో అతిపెద్ద రైల్వే జంక్షన్ విజయవాడ కావటం తో ఇక్కడ వందేభారత్ రైళ్లకు మెయింటెనెన్స్ స్టేషన్ అవసరమన్న ఉద్దేశ్యంతో రైల్వేబోర్డు వందేభారత్ ఎక్స్ప్రెస్ రైళ్ల మెయింటెనెన్స్ డిపో ఏర్పాటుకు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. విజయవాడలో మిల్క్ ఫ్యాక్టరీ ఎగువన ఫ్లై ఓవర్కు సమీపంలో రైల్వే యార్డుకు దగ్గరగా దీనిని ఏర్పాటు చేశారు. ఇప్పటికే వందేభారత్ రైళ్లకు సరిపడా అతిపెద్ద డిపోను ఏర్పాటు చేశారు విజయవాడలో అత్యాధునిక వందేభారత్ రైళ్ల మెయింటెనెన్స్ డిపో తుది దశకు చేరుకుంది. దీనితో వందేభారత్ రైళ్లకు ప్రత్యేకంగా మెయింటెనెన్స్ చేయడం సులభమవుతుంది. ప్రస్తుతం మూడు వందేభారత్ రైళ్లు విజయవాడ మీదుగా నడుస్తుండగా, ఈ డిపో అందుబాటులోకి వస్తే నిర్వహణ మరింత మెరుగుపడుతుంది.



# ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ శైలజ రాయపాటి ఆకస్మిక తనిఖీలు



ఏపీ మహిళా ప్రాంగణాన్ని ,శక్తి సదన్,సఖీ వన్ స్టాప్ సెంటర్, గృహహింస నిరోధక విభాగం, ఎన్టీఆర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, బాలల పరిరక్షణ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ...శక్తి సదన్ లో ఉన్న మహిళల సభ్యులతో వారి సమస్యలను మరీ అడిగి తెలుసుకున్న మహిళా కమిషన్ చైర్మన్. శైలజ రాయపాటిమహిళా కమిషన్ చైర్ పర్సన్ కామెంట్స్ అన్యాయానికి గురికాబడిన మహిళలకు శక్తి సదన్ లో ఉన్న మహిళల సమస్యలపై కలసి మాట్లాడటం జరిగింది..కేంద్రం నుంచి వచ్చే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కలిపి ఇక్కడ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాము.మహిళలకు ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్న వారికి అన్నిరకాల సహాయ సహకారాలు అందుచడం జరుగుతుంది.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లేని దిశా చట్టం పేరుతో మహిళలను మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వ నికి దక్కింది.గత వైసీపీ హయాంలో ఇలాంటి పనులన్నీ సర్వనాశనం చేసి మహిళలకు తీవ్ర అన్యాయం చేశారు. మహిళలు, బాలికలు అనాధాలకు,ఆడబిడ్డలకు ప్రభుత్వంతరుపున మహిళా కమిషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం గత5సం. ల వరకు కోట్లాది రూపాయలు మంజూరు చేసినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో బాధిత మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రాబోయే రోజుల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బంది జరిగినా నూతన వెబ్ సైట్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నాము. అమరావతి రాజధాని మహిళా రైతులపై జరిగిన దాడులు పై జాతీయ స్థాయిలో ఫిర్యాదు చేసిన అప్పటి ప్రభుత్వం పట్టించుకోకుండా గాలికి వదిలేసి చోద్యం చూసారు.రాజధాని మహిళ రైతుల జరిగిన దానిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

# గుంటూరు... సంగం డైరీని సందర్శించిన కెన్యా దేశ గవర్నర్ విల్బెర్ మరియు కెన్యా అధికార బృందం

..

గుంటూరు సంగం డైరీ టెక్నాలజీని పరిశీలించిన కెన్యాదేశ గవర్నర్ డా. విల్బెర్., కెన్యా హెల్త్ కమిటిచైర్మన్ డా. ఫెడ్రిక్ , నంది కౌంటీ అసెంబ్లీ ఎంసిఏ పౌల్ టిర్ర, హెల్త్ సర్వీసెస్ ముఖ్య అధికారిణి: డా. మేరీ సుసాన్, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిస్టోఫర్, బయోమెడికల్ ఆఫీసర్ ఎలిజబెత్ , వెలాసిటీ ప్రాజెక్టు మేనేజ్మెంట్ డైరెక్టర్ హరి మూర్తి,, ప్రెస్ యూనిట్ డైరెక్టర్ .. ఫ్రాన్సిస్తోకలసి సందర్శించిన సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ .సంగం డైరీ వ్యవస్థలు, రైతులతో కలసి ఎలాపనిచేస్తుంది, కెన్యా దేశ గవర్నర్ వారి బృందం తెలిసికోవటం జరిగింది.డైరీ ఎలా ఉద్భవించింది, రైతులతో ఎలా మమేకమై నడిపిస్తున్నారు. భారత దేశంలో పడిపరిశ్రమ కు పెట్టింది పేరు, దీనిపై కెన్యా దేశంలో పాడి పరిశ్రమలను వృద్ధి చెందించాలనే ఉద్దేశ్యంతో సంగం డైరీని పరిశీలించడం జరిగింది.సంగం డైరీ ఛైర్మన్ నరేంద్ర కుమార్ సందర్శకులకు గుంటూరు కో-ఆప్ మిల్క్ యూనియన్ మొదట ఫిబ్రవరి 1977లో APCS చట్టం 1964 కింద నమోదు చేయబడిందని మరియు ఫిబ్రవరి 1997లో APMACS చట్టం 1995 కింద పరస్పర సహాయ సహకార సంఘంగా మార్చబడిందని , తదనంతరం, మేము జూన్ 2013లో కంపెనీల చట్టం 1956 ప్రకారం సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (సంగం డెయిరీ)గా బాడీ కార్పొరేట్‌గా మారామని చెప్పారు.

సంగం డెయిరీకి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో 6799 గ్రామ స్థాయి సొసైటీ లు ఉన్నాయి వాటి ద్వారా షుమారు 1,50,000 మంది పాల ఉత్పత్తిదారులు డెయిరీకి పాలు సరఫరా చేస్తారు అని తెలిపారు .పరిశ్రమలో పాలను ఎలా సేకరించి నిలువచేసి వాటి



అనుబంధ ప్రోడక్ట్స్ ఎలా తయారు చేస్తున్నారు అనేదానిని క్షుణ్ణంగా డైరీ సందర్శనలో వివరించారు . సంగం డైరీ సహకార సంఘాల సహాయంతో పాడి రైతుల వృద్ధికి ఏలాంటి చర్యలు చేపట్టారు అనేది సంగం డైరీ ఛైర్మన్ నరేంద్ర కుమార్ వివరించారు. .

కెన్యాదేశ బృందం కూడా చాలా ఉత్సుకతతో అన్నీ విభాగాలను సందర్శించారు .కెన్యా దేశ ప్రభుత్వం కూడా డెయిరీ వలన రైతాంగానికి చాలా ఉపయోగకరమైన ఆదాయం వస్తోందని ఆశించి రైతాంగాన్ని వృద్ధి పథంలో నడపడానికి అనేక రకాల చర్యలు చేపట్టారు.అని గవర్నర్ విల్బెర్ చెప్పారు.

దానిలో భాగంగా మేము డైరీని పరిశీలించి చూడటం జరిగింది అనిఓ అన్నారు .కెన్యా గవర్నర్ విజిటర్స్ బుక్ లో సంగం డైరీ పరిశ్రమలో తన అనుభవాలను ప్రత్యేకంగా వ్రాసి ధన్యవాదాలు తెలిపారు...

కెన్యా బృందాన్ని సంగం డైరీ ఛైర్మన్ నరేంద్ర కుమార్ దుశ్శాలువా లు కప్పి మెమంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో సంగం డెయిరి ఎం.డి. గోపాల కృష్ణన్ మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నకిలీపత్రాలు సమర్పించిన 17మంది న్యాయవాదులను బార్ కౌన్సిల్ నుండి తొలగింపు

పవర్ ఆఫ్ ఆర్టిఐ గుంటూరు: విద్యకు సంబంధించి నకిలీ ధృవపత్రాలతో న్యాయవాదులుగా కొనసాగుతున్న 17మందిని రాష్ట్ర బార్ కౌన్సిల్ నుండి తక్షణమే తొలగిస్తూ కౌన్సిల్ కార్యదర్శి బి.పద్మలత సోమవారం ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాదులుగా నమోదు అయ్యే సమయంలో రాష్ట్ర బార్ కౌన్సిలు వీరంతా అర్హత లేకుండా తప్పుడు మార్గంలో విద్యకు సంబంధించిన ధృవపత్రాలు సమర్పించారు. రాష్ట్ర ఎన్రోల్మెంట్ కమిటీ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఈ అంశాన్ని తెలియజేయగా, ఏపి బార్ కౌన్సిల్ రోల్స్ నుండి వారి పేర్లు తొలగించాల్సిందిగా ఆదేశాలు అందాయి. ఈ నకిలీ న్యాయ వాదులంతా రాష్ట్ర హైకోర్టుతోపాటు వివిధ ప్రాంతాల్లో న్యాయవాద వృత్తి కొనసాగించారు. ఈ 17మందిని తక్షణమే తొలగిస్తున్నట్లు నోటిఫికేషన్ వెలువరించారు

THE BAR COUNCIL OF THE STATE OF ANDHRA PRADESH

ROC.No. 178 of 2025. Date:12-05-2025.

**NOTIFICATION NO. 1 of 2025**

**REMOVAL OF THE NAMES OF THE ADVOCATES FROM THE ROLLS OF THE BAR COUNCIL OF ANDHRA PRADESH**

It is hereby notified for general information that the Enrolment Committee of the Bar Council of Andhra Pradesh, after causing an enquiry with regard to furnishing of false / fake Educational Certificates produced by the following advocates at the time of Enrolment, recommended the Bar Council of India to remove their names as per the Proviso to Section 26 (1) of the Advocates Act, 1961. The Bar Council of India after giving notice and affording an opportunity of hearing to the advocates, directed the Secretary of the Bar Council of Andhra Pradesh, to remove the names of the advocates from the Rolls of the Bar Council of Andhra Pradesh. Pursuant to the decision of the Bar Council of India, the Enrolment Committee of the Bar Council of Andhra Pradesh in its' meeting held on 03-05-2025 directed to remove the names of the following advocates forthwith from the Rolls of the Bar Council of Andhra Pradesh and instructed the Secretary to issue Notification, accordingly.

Therefore, the following Notification has been issued, removing the names of the following advocates from the Rolls of the Bar Council of Andhra Pradesh forthwith, for furnishing false/fake Educational Certificates at the time of their Enrolment.

Cont...2




THE BAR COUNCIL OF THE STATE OF ANDHRA PRADESH

| S.No. | Name of the Advocate, Enrolment Number and Address as per the Records | Bar Council of India Order U/s. 26(1) of the Advocates' Act, 1961 | Photo of the Advocates |
|---|---|---|---|
| 1. | Mrs. D. Chamundeswari (AP/279/2011), Flat No. 403, Lakshmi Arcade Apts. Nazar Peta, Tenali – 522201 Guntur Dist<br>Practice: Tenali | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 05/2023 | |
| 2. | Mr. Chintalapudi CSN Murthy (AP/1143/2011), D.No.3-29-17, Markandrajupeta, Tuni - 533401, East Godavari Dist<br>Practice : Tuni | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 04/2023 | |
| 3. | Mr. C.D Purushottam (AP/3159/2017), D.No. 1/494, IInd Road Ext. Ananthapuram Dist<br>Practice : Ananthapuram | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 06/2023 | |
| 4. | Ms.D.Ratna Kumari (AP/280/2019), D.No.4-14-222, Post Office Compound Amaravati Road, Guntur Dist - 522007.<br>Practice : A.P High Court | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 07/2023 | |



THE BAR COUNCIL OF THE STATE OF ANDHRA PRADESH

| | | | |
|---|---|---|---|
| 5. | Mr. Kandukuri Vishvak (AP/793/2019), D.No. 4-1-4/A, Ram Nagar, Kandukuri Street, Nidadavole - 534301, West Godavari Dist<br>Practice : Nidadavole | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 08/2023 | |
| 6. | Mr. Nakkella Satyavathi (AP/1435/2019), D.No.1-124, Mamidi Palli Village, Devarapalle Mandal, Visakhapatnam – 531075<br>Practice : Visakhapatnam | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 09/2023 | |
| 7. | Mr. Gedela Raja Sekhar (AP/423/2020) D.No:48-6-64, Flat No.301, Sunanna Residency, Srinagar, Ramatalkies Lane, Visakhapatnam – 530016<br>Practice : Visakhapatnam | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 11/2025 | |
| 8. | Mr. Chagalamarri Siddhaiah (AP/441/2020), D.No. 5-1410, Telephone Office Back Side, Kurichedu Road, Darsi Village & Mandal, Prakasam Dist – 523247<br>Practice : Darsi | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 12/2023 | |
| 9. | Mr. Dega Sai Venkata Suman (AP/661/2020), D.No. 11-1-197/9A, Sarthi Nagar 1 Lane, Kovur, Nellore Dist – 524137<br>Practice : Nellore | Order dt. 04-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 13/2023 | |



THE BAR COUNCIL OF THE STATE OF ANDHRA PRADESH

| | | | |
|---|---|---|---|
| 10. | Mr. Vellapu Naveen (AP/1449/2021) D.No.65-6-287/36, Quary Road, Mulagada Colony, Gajuwaka Depot, Visakhapatnam- 530026<br>Practice : Visakhapatnam | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 12/2025 | |
| 11. | Mr.Venkata Ramanaiah Talluru (AP/257/2022) Mallikarjunapuram(v), Eduru(p), T.P Gudur(md), Nellore Dist- 524311<br>Practice : Nellore | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 13/2025 | |
| 12. | Mr. Medithe Praveena (AP/261/2022), MIG-2, Block – 1, F-1, Visveswaraya Nagar, BHPV(po), Visakhapatnam- 530012<br>Practice : Gajuwaka | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 14/2025 | |
| 13. | Mr. Suresh Babu Yadala (AP/1095/2022), D.No.109-2-131, My Homes, Near RVR College, Dasaripalem, Chowdavaram, Guntur Dist – 522019<br>Practice : Guntur | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 15/2025 | |
| 14. | Mr. Satyanarayana Kurapati (AP/132/2023), 1-106, Setti Balji Street, Konkuduru, Biccavolu Mandal -533343 East Godavari Dist<br>Practice : Rajahmundry | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 16/2025 | |



THE BAR COUNCIL OF THE STATE OF ANDHRA PRADESH

| | | | |
|---|---|---|---|
| 15. | Mr. Subramanyam G (AP/1197/2023), H.No:120/33/1, Old Pet, Palamaner, Chittoor Dist – 517408<br>Practice : Palamaner | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 14/2025 | |
| 16. | Mr. M V Maheswara Rao (AP/1741/2023), D.No.58/2, D.NO:2-374, Burupeta, Darsthota Road, J.V Agraharam Jn, Bheemunipatnam, Visakhapatnam – 531163<br>Practice : Visakhapatnam | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 16/2025 | |
| 17. | Mrs. Prathipathi Padmapriya (AP/2196/2023), D.No:35-6-17/3, Kotturu Street, Samalkot, East Godavari Dist - 533440<br>Practice : A.P High Court | Order dt. 26-03-2025 passed by the Sub-Committee of the BCI and subsequently ratified by the General Body of the BCI on 22-04-2025, vide Removal proceedings No. 19/2025 | |

(B.Padmalatha)
Secretary, Bar Council of A.P.

Copy to :

1. The Secretary, Bar Council of India, New Delhi
2. The Members of the Bar Council of Andhra Pradesh
3. The Secretaries of all the State Bar Councils.
4. All the Registrars, High Court of Andhra Pradesh
5. The Learned Advocate-General, High Court of Judicature, Amaravati
6. The Public Prosecutor, High Court of Andhra Pradesh, Amaravati.






# శానిటేషన్ పై అశ్రద్ధ వహిస్తే సహించం....
# గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

- **ప్రతి రోజూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తున్నారా ?**
- **ఉదయాన్నే వీధులను శుభ్రం చేస్తున్నారా ?**

గుంటూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతినిత్యం కృషి చేస్తున్నామని ఈ విషయంలో చిన్న చిన్న పొరపాట్లు జరిగినా సహించబోమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అధికారులను హెచ్చరించారు. గుంటూరులోని తొమ్మిదో వార్డు యాదవ బజార్లో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రతి రోజూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తున్నారా ? ఉదయాన్నే వీధులను శుభ్రం చేస్తున్నారా ? ఇంటి నుంచి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతుందా? వంటి ప్రశ్నలు ఎమ్మెల్యే నసీర్ అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ పై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారుల తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ ప్రాంతంలోని శానిటేషన్ సూపర్ వైజర్, వార్డు శానిటేషన్ సెక్రటరీలను వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పనులు చేపడుతున్నారని, ఈ క్రమంలో అధికారులు అలసత్వం వహించి గొప్ప ఆశయానికి తూట్లు పొడిస్తే సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ శానిటేషన్ ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామని, ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు. ఇప్పటికైనా అధికారులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యల్లావుల అశోక్, మీరావలి సాయి, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీఐ చట్టం ఇవ్వమంటుంది.. గోప్యత చట్టం వద్దంటుంది..
## -మాడభూషి శ్రీధర్





సమాచార హక్కు చట్టం- 2005 గురించి చెపుతూ అది ఎంతో ఉపయోగకరమైనదని, దానిని ఉపయోగించుకోవాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. చాలా అద్భుతమైన, గొప్ప విషయం చెప్పారు. అయితే సమాచార కమిషనర్‌గా అయిదేళ్ల పాటు నేను పనిచేశాను. ఆర్టీఐ చట్టం కింద వేలాది తీర్పులను వెలువరించాను. ప్రభుత్వాధికారులు ఎన్నో చిన్నచిన్నఅంశాల మీద దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చేవారు. పైస్థాయి అధికారుల వద్దన్నపుడు రెండో సారి అప్పీలుకు సమాచార కమిషనర్ ముందు ప్రతిఘటన కనపడుతూ ఉండేది. చాలా సానుకూల సందర్భాలలో దరఖాస్తుదారులకు సమాచారాన్ని అందించవచ్చని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సందర్భాల్లో దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వనందుకు దాదాపు కోటి రూపాయల వరకు జరిమానాలు కూడా విధించారు. "కేంద్రమంత్రి వైష్ణవ్ వ్యక్తిగత సమాచారాన్ని ఆపేస్తామని అనుకోకండి. ఆ నిషేధాలేమీ లేవు" అని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏప్రియల్ 10న కాంగ్రెస్ నేత జైరాం రమేశ్‌కి రాసిన లేఖలో తెలిపారు. అయితే, ప్రజల వ్యక్తిగత సమాచారం లేదా అధికారుల సమాచారంతో సంబంధం ఉన్న సందర్భాల్లో ప్రభుత్వం నిధుల కేటాయింపు వంటి పథకాలపై సమాచారాన్ని ఇవ్వకుండా నిరాకరిస్తుంది. దీనికోసం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ద్వారా ఆర్‌టీఐ చట్టానికి చేసిన సవరణ ద్వారా పార్లమెంట్ శాసనం తయారు చేసింది. ఇది అనుమానం కాదు. పచ్చినిజం. ఈ చట్టానికి వ్యతిరేకంగా వివిధ పార్టీల నాయకులు, ప్రధాన ప్రతిపక్షాలు కావలిసినంతగా నిరసన తెలపలేదు. దీంతో చాలా వరకు పౌరసమాజంలో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. అంతేకాకుండా, ఇక ఆర్టీఐ కథ అయిపోయినట్టే అనే భయాలు కూడా వ్యక్తమయ్యాయి. పౌరసమాజమే రాజ్యాంగాన్ని, ఆర్టీఐని రక్షించుకోవాలి. దీని కోసం పోరాడాలి. ప్రతిఘటించాలి. ప్రశ్నించాలి. ఆర్టీఐ ద్వారా పారదర్శకంగా ఉంటూ ప్రభుత్వాధికారులు చట్టానికి లోబడే పనిచేయాలని డిమాండ్ చేయాలి.

**ఈ రెండు చట్టాల మధ్య ఇదే గతి..**

డేటా చట్టం త్వరలో అమలులోకి వస్తుందని అధికారికంగా కేంద్రమంత్రి వైష్ణవ్‌తో పాటు పలువురు పేర్కొన్నారు. ఉభయ సభలు ఆమోదించాయి కాబట్టి డీపీడీపీ నియమాలు ప్రకటించిన వెంటనే అమలులోకి వస్తుంది. దీని మీద రాష్ట్రపతి కూడా సంతకం చేశారు. దీనికి సంబంధించిన నియమనిబంధనలను కూడా తయారు చేశారు. అయితే, ఇది సమాచార హక్కు చట్టానికి తీవ్ర అటంకంగా తయారైంది. దీని వల్ల తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని ఆర్టీఐ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. డిజిటల్ హక్కుల పరిరక్షకుల నుంచి పారదర్శకత కోసం పోరాడే సంస్థల వరకు వివిధ పౌరసమాజ వర్గాలు ఈ సవరణపై సంవత్సరాలుగా హెచ్చరికలు చేస్తూనే వచ్చాయి.

2024 ఎన్నికలలో చాలా మంది ఎంపీలు రాజ్యాంగాన్ని, ఆర్టీఐని రక్షిస్తారని అనుకున్నాం. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ లేదు కనుక రాజ్యాంగానికి, ఆర్టీఐ వంటి వాటికి ఢోకా లేదనుకున్నాం. కానీ ఒక వైపు టీడీపీ, దాని మిత్ర పక్షం జనసేన మరోవైపు నితీశ్ కుమార్ పార్టీ జేడీయూ తమ బాధ్యతను విస్మరించాయి. ఈ సమాచార హక్కు చట్టం- 2005 గురించి చెపుతూ అది ఎంతో ఉపయోగకరమైనదని, దానిని ఉపయోగించుకోవాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. చాలా అద్భుతమైన, గొప్ప విషయం చెప్పారు. అయితే సమాచార కమిషనర్‌గా అయిదేళ్ల పాటు నేను పనిచేశాను. ఆర్టీఐ చట్టం కింద వేలాది తీర్పులను వెలువరించాను. ప్రభుత్వాధికారులు ఎన్నో చిన్నచిన్నఅంశాల మీద దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చేవారు. పైస్థాయి అధికారుల వద్దన్నపుడు రెండో సారి అప్పీలుకు సమాచార కమిషనర్ ముందు ప్రతిఘటన కనపడుతూ ఉండేది. చాలా సానుకూల సందర్భాలలో దరఖాస్తుదారులకు సమాచారాన్ని అందించవచ్చని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సందర్భాల్లో దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వనందుకు దాదాపు కోటి రూపాయల వరకు జరిమానాలు కూడా విధించారు.

“కేంద్రమంత్రి వైష్ణవ్ వ్యక్తిగత సమాచారాన్ని ఆపేస్తామని అనుకోకండి. ఆ నిషేధాలేమీ లేవు” అని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏప్రియల్ 10న కాంగ్రెస్ నేత జైరాం రమేశ్‌కి రాసిన లేఖలో తెలిపారు. అయితే, ప్రజల వ్యక్తిగత సమాచారం లేదా అధికారుల సమాచారంతో సంబంధం ఉన్న సందర్భాల్లో ప్రభుత్వం నిధుల కేటాయింపు వంటి పథకాలపై సమాచారాన్ని ఇవ్వకుండా నిరాకరిస్తుంది. దీనికోసం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ద్వారా ఆర్‌టీఐ చట్టానికి చేసిన సవరణ ద్వారా పార్లమెంట్ శాసనం తయారు చేసింది. ఇది అనుమానం కాదు. పచ్చినిజం. ఈ చట్టానికి వ్యతిరేకంగా వివిధ పార్టీల నాయకులు, ప్రధాన ప్రతిపక్షాలు కావలిసినంతగా నిరసన తెలపలేదు. దీంతో చాలా వరకు పౌరసమాజంలో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. అంతేకాకుండా, ఇక ఆర్టీఐ కథ అయిపోయినట్టే అనే భయాలు కూడా వ్యక్తమయ్యాయి. పౌరసమాజమే రాజ్యాంగాన్ని, ఆర్టీఐని రక్షించుకోవాలి. దీని కోసం పోరాడాలి. ప్రతిఘటించాలి. ప్రశ్నించాలి. ఆర్టీఐ ద్వారా పారదర్శకంగా ఉంటూ ప్రభుత్వాధికారులు చట్టానికి లోబడే పనిచేయాలని డిమాండ్ చేయాలి.

**ఈ రెండు చట్టాల మధ్య ఇదే గతి..**

డేటా చట్టం త్వరలో అమలులోకి వస్తుందని అధికారికంగా కేంద్రమంత్రి వైష్ణవ్‌తో పాటు పలువురు పేర్కొన్నారు. ఉభయ సభలు ఆమోదించాయి కాబట్టి డీపీడీపీ నియమాలు ప్రకటించిన వెంటనే అమలులోకి వస్తుంది. దీని మీద రాష్ట్రపతి కూడా సంతకం చేశారు. దీనికి సంబంధించిన నియమనిబంధనలను కూడా తయారు చేశారు.

అయితే, ఇది సమాచార హక్కు చట్టానికి తీవ్ర అటంకంగా తయారైంది. దీని వల్ల తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని ఆర్టీఐ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. డిజిటల్ హక్కుల పరిరక్షకుల నుంచి పారదర్శకత కోసం పోరాడే సంస్థల వరకు వివిధ పౌరసమాజ వర్గాలు ఈ సవరణపై సంవత్సరాలుగా హెచ్చరికలు చేస్తూనే వచ్చాయి.

2024 ఎన్నికలలో చాలా మంది ఎంపీలు రాజ్యాంగాన్ని, ఆర్టీఐని రక్షిస్తారని అనుకున్నాం. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ లేదు కనుక రాజ్యాంగానికి, ఆర్టీఐ వంటి వాటికి ఢోకా లేదనుకున్నాం. కానీ ఒక వైపు టీడీపీ, దాని మిత్ర పక్షం జనసేన మరోవైపు నితీశ్ కుమార్ పార్టీ జేడీయూ తమ బాధ్యతను విస్మరించాయి. ఈ పార్టీల మీద పెట్టుకున్న ఆశలన్నీ ఆవిరైపోయాయి. 120కి పైగా విపక్ష ఎంపీలు, కాంగ్రెస్ నాయకులు ఈ సవరణను రద్దు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఉత్తరం కూడా రాశారు. అయితే, మంత్రి అశ్వినీ వైష్ణవ్ తమ సవరణను సమర్థించుకుంటూ రాసిన లేఖలో 2017లో సుప్రీంకోర్టు ఇచ్చిన గోప్యతా హక్కు తీర్పు ప్రకారమే చట్టం చేస్తున్నామన్నారు. ఆ తీర్పులో వ్యక్తిగత సమాచారం గోప్యతా హక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమని మంత్రి సమర్థించుకున్నారు. "సమాచార హక్కుకు గోప్యతా హక్కు చట్టాలకు మధ్య సమన్వయం అవసరం" అని వైష్ణవ్ పేర్కొన్నారు.

**మంత్రికి అంజలి జవాబు..**

అయితే, సమస్య అంతా ఈ సమన్వంతోనే ఏర్పడింది. వారి నిమయనిబంధనలు ఆర్టీఐకి వ్యతిరేకమైనట్టు స్పష్టంగా అర్థమవుతుంది. సమాచార హక్కు చట్టంలోనే ఈ సమతుల్యత ఇప్పటికే ఉందని ప్రముఖ ఆర్టీఐ కార్యకర్తలు వివరిస్తున్నారు. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 8(1)(j)లో వ్యక్తిగత సమాచారానికి మినహాయింపు ఇచ్చే సెక్షన్ సరిపోతుంది. అందులో ఈ రెండు హక్కులకు మధ్య సమతుల్యత కలిగి ఉందని, ఆ సమాచారం కోసం దురుద్దేశంతో ప్రయత్నించేలా మారకుండా జాగ్రత్తలు తీసుకున్నామని నేషనల్ క్యాంపెయిన్ ఫర్ పీపుల్స్ రైట్ టు ఇన్ఫర్మేషన్(ఎన్‌సీపీఆర్ఐ) సంయుక్త సమన్వయకర్త అంజలి భారద్వాజ్ వివరంగా తెలిపారు. 2005లో చట్టం అమలులోకి రానివరకు గోప్యతా హక్కు, సమాచార హక్కు మధ్య సమతుల్యతను సాధించేందుకు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని ఆమె అన్నారు.

మంత్రి అశ్విని వైష్ణవ్ తన లేఖలో "అధికార దుర్వినియోగం, అవినీతిని బయటపెట్టేందుకు అవసరమైన సమాచారాన్ని ప్రజలు పొందే హక్కును తీవ్రంగా పరిమితం చేస్తాయి" అన్నారు. డీపీడీపీ చట్టంలో మరో సవరణ ప్రకారం "పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఇవ్వలేని సమాచారం ప్రజలకు కూడా ఇవ్వలేం" అనే నిబంధనను తొలగించారు. దీనిపై కూడా వైష్ణవ్ స్పందించలేదని భారద్వాజ్ అన్నారు. వైద్యానికి సంబంధించిన సమాచారం మాత్రం అందుబాటులో ఉంటుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు. "చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశాలను నివారించడానికి" ఈ సవరణలు చేశామని పేర్కొన్నారు.









**ఈ సంఘర్షణ కనపడడం లేదా..!**

సమాచార హక్కు(ఆర్టీఐ)చట్టం, డేటా రక్షణ చట్టాల మధ్య వైరుధ్యం ఉంది. అంతేకాకుండా వీటి మధ్య తీవ్రమైన సంఘర్షణ ఉంది. ఆ చట్టాన్ని చూపించి ఈ చట్టాన్ని కొట్టి పారేసేందుకు ఉపయోగిస్తారు. దుర్వినియోగం చేస్తారు. ఆర్టీఐ చట్టం ప్రజలకు సమాచారాన్ని బహిర్గతం చేయాలనే హక్కును కల్పిస్తుంది, అయితే డేటా రక్షణ చట్టం వ్యక్తిగత సమాచారాన్ని రక్షిస్తుందని అంటున్నారు. ఈ రెండింటి మధ్య సంఘర్షణ ఎందుకంటే ఆర్టీఐ చట్టం కింద కోరిన సమాచారాన్ని బహిర్గతం చేయవచ్చు, ఇది వ్యక్తిగత డేటా రక్షణను వద్దనవచ్చు. ఒకవేళ పొరబాటుగా సమాచారం ఇస్తే కోట్ల రూపాయల విలువైన జరిమానాను విధించే అధికారాన్ని ప్రభుత్వానికి పార్లమెంట్ ద్వారా అందించబడింది.

ఆర్టీఐ చట్టానికి డేటా రక్షణ చట్టాల మధ్య సమతుల్యతను ఎవరు కనిపెడతారన్నది చాలా ముఖ్యం. ఆర్టీఐ చట్టం పారదర్శకతను ప్రోత్సహించడమే కాకుండా, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించే హక్కును కూడా గౌరవించాల్సిందే. ఈ రెండు చట్టాల మధ్య సమతుల్యతను కనుగొనడానికి, ఆర్టీఐ చట్టంలోని కొన్ని నిబంధనలను సవరించడం లేదా కొత్త నిబంధనలను జోడించడం ద్వారా సాధ్యం లేదని ప్రజాస్వామ్య వాదులు అంటున్నారు. రాబోయే రోజుల్లో డేటా చట్టం కింద కొందరు కమిషనర్‌లు వస్తారు. అప్పుడు లేని ఆర్టీఐ కమిషనర్ చట్టం చట్టబండలైపోతే రాబోయే డేటా చట్టం కింద వచ్చే కమిషనర్ ఏం చేస్తారు. ఇద్దరికి ఇద్దరు కేంద్ర మంత్రుల కిందే అధికారులుగా పనిచేస్తారా?

**సమాచార హక్కు మరియు గోప్యతా హక్కు మధ్య తేడా ఏమిటి?**

ఒక వైపు, RTI సమాచార ప్రాప్యతను విస్తరిస్తుంది; మరోవైపు, గోప్యతా హక్కు దానిని రక్షిస్తుంది . ఇంకా, అవి రెండూ ప్రభుత్వ అతిక్రమణ నుండి పౌరుల హక్కులను రక్షిస్తాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19 మరియు 21 ప్రకారం, గోప్యతా హక్కు ప్రాథమిక హక్కు (జస్టిస్ పుట్టస్వామి vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు).

**గోప్యత మరియు సమాచార గోప్యత మధ్య తేడా ఏమిటి?**

గోప్యత అంటే వ్యక్తులు తమ శరీరం, ఆలోచనలు, ప్రైవేట్ ప్రదేశాలు, ప్రైవేట్ ప్రవర్తన మరియు తమ గురించిన వ్యక్తిగత సమాచారం వంటి వారి వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాప్యతను నియంత్రించుకునే హక్కు. కంప్యూటర్ నీతిలో అత్యధిక శ్రద్ధ సమాచార గోప్యతకు పోయింది, ఇది వ్యక్తిగత డేటా బహిర్గతంను నియంత్రించే హక్కు.

**ప్రైవేట్ ఆసుపత్రులకు ఆర్టీఐ వర్తిస్తుందా?**

అవును, సమాచార హక్కు (RTI) చట్టం భారతదేశంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు వర్తిస్తుంది, ముఖ్యంగా వైద్య రికార్డులను యాక్సెస్ చేసే విషయానికి వస్తే. RTI చట్టం ప్రకారం చికిత్సను "సేవ"గా పేర్కొంటూ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులు రెండూ రోగులకు లేదా వారి కుటుంబాలకు వైద్య రికార్డులను అందించాలని కేంద్ర సమాచార కమిషన్ (CIC) ఆదేశించింది

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్టీఐ
తెలుగు మాస పత్రిక సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

పౌర సమాచార అధికారి
కార్యాలయం పేరు:
చిరునామా :

స్థలం:
తేదీ:

ఆర్యా,

పౌర సమాచార అధికారి గారికి **సమాచారం కోసం విన్నపం**

సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) అనుసరించి క్రింది సమాచారాన్ని సెక్షన్ 4(4) ప్రకారం తెలుగు భాషలో ప్రతి పేజీని సెక్షన్ 2(J)(II) ప్రకారం ధ్రువీకరించి ఇవ్వగలరు

1. ----------------------------------------------------------------------------------------------------
2. ----------------------------------------------------------------------------------------------------
3. ----------------------------------------------------------------------------------------------------
4. ----------------------------------------------------------------------------------------------------

**దరఖాస్తుదరుడు చిరునామా**

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, దరఖాస్తు రుసుము రూ____ లు నగదు/డిమాండ్ డ్రాఫ్ట్/బ్యాంకర్స్ చెక్/ చలానా/కోర్టుఫీజు స్టాంపులు/ఇండియన్ పోస్టల్ ఆర్డర్ చెల్లించడమైనది / జతపరచటమైనది. రశీదు ఇవ్వగలరు.

______________________________
______________________________
______________________________

కృతజ్ఞతలతో
భవదీయ

**దరఖాస్తుదరుడు చిరునామా**

______________________________
______________________________
______________________________
______________________________
______________________________

దరఖాస్తుదారు సంతకం
పేరు :______________

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్‌టీఐ
తెలుగు మాస పత్రిక
సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

**మొదటి అప్పిలేట్ అధికారి గారికి,**
**కార్యాలయం పేరు:**
**చిరునామా :**

స్థలం:
తేదీ:

ఆర్యా,

విషయం: సమాచార హక్కు చట్టం- 2005 సెక్షన్ 19(1) ప్రకారం చేసుకుంటున్న మొదటి అప్పీలు విన్నపం.

క్రింద పేర్కొన్న దరఖాస్తుదారుడినైన నేను సెక్షన్ 6, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం కోరుతూ మీ శాఖ/విభాగం/ఆఫీసు ప్రజా సమాచార అధికారి వద్ద దరఖాస్తు చేసుకున్నాను. ప్రజా సమాచార అధికర్ వద్ద నేను సమాచారం కోసం చేసిన దరఖాస్తును దాఖలు చేసి ముప్పది దినములు పైగా గడిచినప్పటికీ నేను అభ్యర్థించిన సమాచారాన్ని ఇవ్వలేడు. ప్రజా సమాచార అధికారి నా దరఖాస్తుపై ఏ విధంగానూ స్పందించలేదు. (లేదా నా దరఖాస్తును ప్రజా సమాచార అధికారి అహేతుకమైన కారణాల చేత తిరస్కరించారు.)

కావున నా అప్పీలు స్వీకరించి నేను కోరిన సమాచారాన్ని త్వరితంగా ఇవ్వడానికి ప్రజా సమాచార అధికారికి తగిన ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా కోరుచున్నాను అభ్యర్థించిన సమాచారాన్ని ఇవ్వడంలో నిర్లక్ష్యంగా జాప్యం చేసిన ప్రజా సమాచార అధికారిపై శాఖాపరమైన చర్యలను కూడా కోరుచున్నాను. ఈ అప్పీలు ప్రతితోపాటు నేను ప్రజా సమాచార అధికారి వద్ద దాఖలు చేసుకున్న దరఖాస్తు కాపీని పోస్టల్ రశీడు నకళ్ళను స్వీయ ధృవీకరణతో జతచేయడమైనది

ధన్యవాదాలు

కృతజ్ఞతలతో
భవదీయ

దరఖాస్తుదారు సంతకం
పేరు : ______________

**దరఖాస్తుదరుడు చిరునామా**

______________________________
______________________________
______________________________
______________________________
______________________________

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్టీఐ
తెలుగు మాస పత్రిక సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

కేంద్ర / రాష్ట్ర సమాచర కమిషన్ వారి దివ్యసముఖమునకు. స్థలం:
-------------------------------- తేదీ:
--------------------------------
--------------------------------
--------------------------------

ఆర్యా,

విషయం: సమాచార హక్కు చట్టం- 2005 సెక్షన్ 19(3) ప్రకారం చేసుకుంటున్న మొదటి అప్పీలు విన్నపం.

నేను సమాచారం కోసం ప్రజా సమాచార అధికారికి సెక్షన్ 6, సమాచార హక్కు చట్టం క్రింద ది న దరఖాస్తు చేసుకున్నాను. నా దరఖాస్తుపై సమాచార అధికారి ముప్పది దినములు గడిచినప్పటికీ ఏ విధంగానూ స్పందించలేడు. (లేదా నా దరఖాస్తును ప్రజా సమాచర అధికారి అహేతుక కారణాల చేత తిరస్కరించాడు) ఈ విషయంపై నేను మొదటి అప్పిలేట్ అధికారికి ....... న అప్పీలు విన్నపం చేసుకున్నాను మొదటి అప్పిలేట్ అధికారి కూడా నేను అభ్యర్థించిన సమాచారాన్ని నాకు అందించడంలో ఏ మాత్రం స్పందించలేడు. (లేదా మొదటి అప్పిలేత్ అధికారి కూడా ప్రజా సమాచార అధికారి సమాచారాన్ని తిరస్కరించడానికి చెప్పిన అహేతుక కారణాలను సమర్థిస్తూ నా అప్పీలును కొట్టివేశారు) అందువలన నేను గౌరవనీయులైన కేంద్ర / రాష్ట్ర కమీషన్ వారైన తమరికి రెండవ అప్పీలు చేసుకుంటున్నాను.

కావున నాయండు దయవుంచి నా అప్పీలు విన్నపంపై సత్వర విచారణ జరిపి నేను అభ్యర్తించిన సమాచారాన్ని నాకు జాప్యం లేకుండా ఇప్పించవలసిందిగా కోరుచున్నాను. సమాచారాన్ని చట్ట ప్రకారం అందినడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజా సమాచార అధికారి మరియు మొదటి అప్పిలేట్ అధికారిపై శాఖాపరమైన చర్యలను తీసుకోమని ఆదేశాలను జారీ చేయడంతో పాటు, పెనాల్టీని కూడా విధించమని కోరుచున్నాను. ఈ అప్పీలు అంశానికి సంబంధించిన పూర్తి ఉత్తర ప్రత్యుత్తరాల నకళ్ళను, పోస్టల్ అక్నాలెడ్మెంటు స్వీయ ధృవీకరణతో నా అప్పీలు ప్రతికి జతచేయడమైనది.

ధన్యవాదాలు

కృతజ్ఞతలతో
భవదీయ

**దరఖాస్తుదరుడు చిరునామా**
____________________
____________________
____________________
____________________
____________________

దరఖాస్తుదారు సంతకం
పేరు : ______________

# సమాచార హక్కు చట్టం- 2005

ప్రజా సమాచార అధికారికి,
--------------------------------
--------------------------------
--------------------------------
--------------------------------

స్థలం:
తేదీ:

ఆర్యా,

నేను ది_______న. మీ కార్యాలయంలో ఒక విషయమై సమాచారం కొరకు సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్నాను. దాదాపు రాజులు గడిచినప్పటికీ నేను కోరిన సమాచారాన్ని నాకు లభ్యం చేయలేడు. అంతేగాక నా దరఖాస్తుకు ఇప్పటివరకూ ఎటువంటి స్పందనా నాకు రాలేడు కనుక ఈ విషయంలో ఈ దిగువ ప్రస్తావించబడిన సమాచారాన్ని ఇవ్వగలరు.

1. నా దరఖాస్తుకు సంబంధించి మీరు చేపట్టిన రోజువారీ చర్యలు.
2. నా దరఖాస్తు మీ కార్యాలయంలో అందిన నాటినుంచి నేటివరకు ఏ అధికారివద్ద నా దరఖాస్తును పరిశీలన నిమిత్తం సమర్పించబడిన మరియు ఏయే అధికారులవద్ద ఎన్ని రోజులు దరఖాస్తు వున్న వివరాలను తెలియజేయండి.
3. ప్రస్తుతం నా దరఖాస్తు ఏ అధికారివద్ద పెండింగులో వుంది మరియు ఎన్ని రోజులనుండి ఆ విధంగా వున్నడో తెలియజేయగలరు.
4. మీ కార్యాలయం పౌరసేవా పత్రంలో నిర్దేశించిన ప్రకారం నా అభ్యర్ధనను ఎన్ని గరిష్ట దినాలలో పరిష్కరించగలలో తెలుపగలరు. ఆ విధంగా పరిష్కరించబడనప్పుడు నాకుగల పరిహార హక్కును తెలియజేయగలడు. నా అభ్యర్ధనను పరిష్కరించకుండా కాలయాపన చేసిన అధికారి పేరు ఇతర వివరాలను తెలియజేయండి.
5. నా అభ్యర్ధనను పరిష్కరించకుండా కాలయాపన చేసిన సంబంధిత అధికారిపై అమలులో వున్న నియమ నిబంధనల ప్రకారం చేపట్టవలసిన క్రమశిక్షణా చర్యలను గూర్చి తెలియజేయగలరు.

ధన్యవాదాలు,

కృతజ్ఞతలతో
భవదీయ

దరఖాస్తుదారు సంతకం
పేరు : _______________

**దరఖాస్తుదరుడు చిరునామా**
________________________________
________________________________
________________________________
________________________________
________________________________

RNI No : APTEL/2016/66417
సమాచార విప్లవానికి నాంది... ప్రజల పక్షపాతి
పవర్ ఆఫ్ ఆర్‌టీఐ
తెలుగు మాస పత్రిక సమాచార హక్కు చట్టం 2005
RTI is Every Citizen Right

# సమాచార హక్కు చట్టం- 2005

**పౌర సమాచార అధికారి** స్థలం:
**కార్యాలయం పేరు:** తేదీ:
**చిరునామా :**

ఆర్యా,
పౌర సమాచార అధికారి గారికి **రికార్డుల తనిఖీ / పరిశీలన కొరకు దరఖాస్తు**

**సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 2(J)(I) ప్రకారం**
క్రింది పేర్కొనబడిన అంశములకు / సమాచారానికి సంబంధించిన పూర్తి రికార్డులు, ఫైళ్ళు, జీవోలు, నోట్ ఫైల్స్, మెమోలు, సర్క్యులర్లు మరియు స.హ.చట్టం 2005, సెక్షన్ 2(ఎఫ్)లో ఉన్న సమాచారాన్ని పరిశీలన / తనిఖీ చేయనున్నాను. అందుకు అనుమతిస్తూ, తేది, సమయం, స్థలం కేటాయించగలరు. పరిశీలన / తనిఖీ చేయు అంశములు:

- ------------------------------------------------------------------------------------------------------------
- ------------------------------------------------------------------------------------------------------------
- ------------------------------------------------------------------------------------------------------------
- ------------------------------------------------------------------------------------------------------------

పరిశీలన/తనిఖీ అనంతరం అవసరమైన సమాచారం (ప్రింట్/ఎలక్ట్రానిక్ రూపంలో)/కాపీలను ధృవీకరించి అందించగలరు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, దరఖాస్తు రుసుము రూ____ లు నగదు/డిమాండ్ డ్రాఫ్ట్/ బ్యాంకర్స్ చెక్/చలానా/కోర్టుఫీజు స్టాంపులు/ఇండియన్ పోస్టల్ ఆర్డర్ చెల్లించడమైనది / జతపరచటమైనది. రశీదు ఇవ్వగలరు.

కృతజ్ఞతలతో
భవదీయ

**దరఖాస్తుదరుడు చిరునామా**
______________________________
______________________________
______________________________
______________________________
______________________________

దరఖాస్తుదారు సంతకం
పేరు : ______________

# సమాచార హక్కు చట్టం- 2005

## ఫిర్యాదు / వినతిపత్రంపై తీసుకున్న చర్యలు గురించి సమాచారం కొరకు దరఖాస్తు

శ్రీ / శ్రీమతి ప్రజా సమాచార అధికారి గారు, తేది:
సమాచార హక్కు చట్టం-2005
C/o____________________కార్యాలయం,
_______________________మండలం.
_______________________.జిల్లా.

ఆర్యా,

విషయం సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు.
సూచిక: అకనాలెడ్జ్ మెంట్ కలిగిన నా యొక్క ఫిర్యాదు వినతిపత్రం తేది :_________

***---***

__________తేదీన అందజేయడమైనది. దానికి స్పందన లేదు. తమ కార్యాలయం పౌర హక్కుల పత్రం ప్రకారం తీసుకున్న చర్యలు సమాచార హక్కు దరఖాస్తు చేసేంత వరకు తెలియజేయలేదు. ఈ ఫిర్యాదు /వినతిపత్రంను పురస్కరించుకుని దిగువ సమాచారం కావలయును.

1. నేను ఫిర్యాదు / వినతిపత్రం అందజేసిన నాటి నుంచి నాకు సమాచారం ఇచ్చు తేదీ వరకు తీసుకున్న రోజు వారీప్రగతి నివేదికలు కావలయును.
2. నా ఫిర్యాదు / వినతిపత్రం ఏ రోజు ఏ అధికారి వద్ద ఎన్ని రోజులు ఉన్నది ? ఆ అధికారి పేరు, హోదా, వారు చర్యలు నిమిత్తం తీసుకున్న రోజులు తెలియజేయగలరు.
3. నా ఫిర్యాదు / వినతిపత్రంపై తీసుకున్న చర్యల్లో భాగంగా నోట్ ఫైల్స్, మార్జిన్ నోటింగ్స్, సంబంధిత వర్గాలతో చేసిన ఉత్తరప్రత్యుత్తరాలు కాపీలు కావలయును.
4. నా ఫిర్యాదు / వినతిపత్రంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారి / ఉద్యోగి అధికారి పేరు, హోదా తెలియజేయగలరు.
5. నా ఫిర్యాదు / వినతిపత్రంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారి / ఉద్యోగి నిర్దేశిత గడువులో స్పందించకపోత ఆయన / ఆమెపై పర్యవేక్షించాల్సిన అధికారి పేరు, హోదా, ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిని అనుసరించి తీసుకున్న చర్యలు కాపీలు కావలయును.
6. తమ కార్యాలయంనకు అందజేసిన ఫిర్యాదు వినతిపత్రం ఎంత కాల వ్యవధిలోగా పరిష్కరించగలరో తెలియజేయగలరు.

సమాచార హక్కు చట్టం- 2005 ప్రకారం దరఖాస్తు రుసుం రూ.....లు (అక్షరాల రూ...) నగదు /డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్స్ చెక్ చలానా / కోర్టు ఫీజు స్టాంపులు / ఇండియన్ పోస్టల్ ఆర్డర్ చెల్లిం చడమైనది / అతికించడమైనది / జతపరచడమైనది. తెలుపు రేషన్ కార్డుదారు దరఖాస్తు రుసుం చెల్లించనక్కర్లేదు. కావున రేషన్ కార్డు నకలును దరఖాస్తుకు జతపరచడమైనది. నేను కోరిన సమాచారాన్ని ప్రింట్/ ఎలక్ట్రానిక్ రూపంలో నిర్ణీత గడువులోగా ఇవ్వగలరు. సదరు సమాచారాన్ని సమాచార హక్కు చట్టం సెక్షన్ 2() (2) ప్రకారం ప్రతి పేజీని ధృవీకరించి ఇవ్వగలరు.

ధన్యవాదములతో...

భవదీయ

దరఖాస్తుదారు సంతకం
పేరు : ____________

**దరఖాస్తుదరుడు చిరునామా**

________________________
________________________
________________________
________________________
________________________

# పిల్లల ప్రపంచం

## వేమన పద్యాలు

**నిక్క మైన మంచినీల మొక్కటి చాల**
**తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల?**
**చాటుపద్యములను చాలదా ఒక్కటి**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

భావం: తట్టెడు గులకరాళ్ళ కంటె ఒకమంచి నీలము శ్రేష్ఠము. అదే విధముగ వ్యర్థమైన పద్యముల వంటె ఒక చక్కని చాటు పద్యము శ్రేష్ఠమవుతుంది.

-----------------------------------------------------

**మిరపగింజచూడ మీద నల్లగనుండు**
**కొరికిచూడు లోనచురుకు మనును**
**సజ్జను లగునారి సారమిట్లుండురా**
**విశ్వదాభిరామ! వినురవేమ!**

భావం: మిరియపుగింజ మీద నల్లగానుప్పటికి దానిని కొరికిన వెంటనే చురుక్కుమంటుంది. మంచి వారు పైకి ఏవిధముగా కనిపించినప్పటికీ అతనిని జాగ్రత్తగా గమనించినచో అసలు విషయము బయటపడుతుంది.

-----------------------------------------------------

**మృగమదంబు చూడ మీఁద నల్లగనుండు**
**బరిఢవిల్లు దాని పరిమళంబు**
**గురువులైన వారి గుణము లీలాగురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

భావం: కడివెడు గాడిదపాలకంటె గరిటెడు ఆవుపాలు మేలును కలిగించును. భక్తితో పెట్టిన కూడు పట్టెడు అయినప్పటికి తృప్తిని కలిగిస్తుంది.

## సుమతీ శతకం

**లావుగలవానికంటెను**
**భావింపగ నీతిపరుడు బలవంతుండౌ**
**గ్రావంబంత గజంబును**
**మావటివాడెక్కినట్లు మహిలో సుమతీ!**

భావం: మంచిబుద్ధికలవాడా! శరీర బలం ఉన్నవాని కంటె తెలివితేటలు ఉన్నవాడు అందరికంటే బలవంతుడు. పర్వతమంత ఆకారంలో ఉండే ఏనుగును సైతం మావటివాడు అవలీలగా లొంగదీసి దానిమీదకు ఎక్కగలడు. కండలు తిరిగి, శరీరం దృఢంగా ఉండిబలవంతులైనవారు చాలామంది ఉంటారు. అలాగే బాగా చదువుకుని తెలివితేటలు సంపాదించుకున్న నీతిమంతులు కూడా ఉంటారు.

-----------------------------------------------------

**బలవంతుడ నాకేమని**
**పలువురతో నిగ్రహించి పలుకుట మేలా**
**బలవంతమైన సర్పము**
**చలిచీమల చేతచిక్కి చావదె సుమతీ!**

భావం: మంచిబుద్ధికలవాడా! తనకు శక్తి ఉంది కనుక, తనను ఎవ్వరూ ఏమీ చేయలేరనుకునేవారు కొందరు ఉంటారు. వారు ఇతరులందరినీ తీసిపారేసినట్లు మాట్లాడతారు. అందువల్ల వారికి మంచి కలుగదు. ఎంతోబలం ఉన్న పాము అన్నిటికంటె చిన్నప్రాణులైనచీమలకు దొరికిపోయి, ప్రాణాలు పోగొట్టుకుంటుంది

# పిల్లల ప్రపంచం




S. పర్ణిక సత్యసిరి
UKG నుండి 1వ తరగతి వరకు ప్రమోట్ చేయబడింది,
రవీంద్ర భారతి స్కూల్



కెవిపి కార్తికేయన్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం
విజ్ఞాన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,
దువ్వాడ విశాఖపట్నం.
పెన్సిల్ తో వేసిన చిత్రం -కృష్ణుడు జగన్నాథ స్వామి

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో
ఏమి సరిపోతాయో కనుక్కోండి

| | |
|---|---|
| కబడి | పదకొండు |
| క్రికెట్ | ఇద్దరు / నలుగురు |
| చదరంగం | ఏడుగురు |
| బ్యాడ్మింటన్ | తొమ్మిది |
| ఖో ఖో | ఇద్దరు |

**సమాధానం:**
కబడి - ఏడుగురు, క్రికెట్-పదకొండు, చెదరంగం - ఇద్దరు, బ్యాట్మెంటన్- ఇద్దరు/ నలుగురు, ఖో ఖో - తొమ్మిది

**వేద గణిత ట్రిక్స్ ఏమిటి?**

**ఉపాయం 1: త్వరిత గణనల కోసం 7 వేద గణిత ఉపాయాలు**

1. 5 తో ముగిసే సంఖ్యను వర్గీకరించడం

1. ఈ వేద గణిత ఉపాయం కోసం , ముందుగా, ఆ సంఖ్య యొక్క యూనిట్ అంకెను, అంటే 5 ను 5 తో గుణించండి.

2. తరువాత, 5 కి ముందు ఉన్న సంఖ్యను తదుపరి పెద్ద సంఖ్యతో గుణించండి.

3. చివరగా, ఖచ్చితమైన ఫలితాన్ని పొందడానికి వాటిని వరుసగా ఉంచండి.

ఈ గణన కోసం మీరు 135 సంఖ్యను తీసుకుంటారని అనుకుందాం.

దశ 1: 135 లో 5 ని 5 తో గుణించి 25 పొందండి.

5X5 = 25

దశ 2: ముందు సంఖ్యను (ఈ సందర్భంలో 13) తదుపరి సంఖ్య అయిన 14 తో గుణిస్తే 182 వస్తుంది.

13 X 14 = 182

దశ 3: చివరగా, 135 యొక్క వర్గాన్ని 18225 గా పొందడానికి వాటిని వరుసగా ఉంచండి.

# పిల్లల ప్రపంచం



K. Naga Ruthika , 8th class
Mothers integral school
State Awardee in School Level
Vidyanagar, Hyderabad



K. రేష్మిక ,శాంతి ప్రాథమిక పాఠశాల
కాచిగూడ, హైదరాబాద్
3వ తరగతి



K. Hasini ,IIIT Srikakulam
Engineering -II Year (E2)
Computer Science Engineering

## కథ - అబద్ధం' చెప్పకూడదు!

అనగనగా ఒక ఊరిలో శాంతమ్మ అనే ఒక ఆమే ఉండేది. ఆమే ఒకసారి బాగా జబ్బు చేసింది. తన మనవడు అయిన అవినాష్ ని పిలిచి, "జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పనని నాకు ప్రమాణం చెయ్యి" అని అడిగింది.



అందుకు సరేనని చెప్పిన అవినాష్ తన అమ్మమ్మ చేతిలో చెయ్యి వేసి ప్రమాణం చేశాడు. ఒకరోజు అవినాష్ అడవి మార్గాన పట్టణానికి వెళుతూండగా దొపిడీ దొంగలు అతడిని చుట్టు ముట్టారు. వారిలో ఒకడు "నీ దగ్గరేం ఉన్నాయి?" అని అడిగాడు."నా దగ్గర యాభై రూపాయలున్నాయి" అని చెప్పాడు అవినాష్ . దొంగలు అతని జేబులన్నీ వెతికారు. కానీ ఏమీ దొరకలేదు. వాళ్లు మారు మాట్లాడకుండా వెళ్లిపోబోతుంటే, వెనక్కి పిలిచి, "నా దగ్గర నిజంగానే యాభై రూపాయలు ఉన్నాయి. ఆ నోటుని నేను నా చొక్కా జేబులో రహస్యంగా దాచాను. అది మీకు కనపడలేదు. ఇదిగో తీసుకోండి" అంటూ యాభై రూపాయల నోటు వారి చేతికి ఇవ్వబోయాడు అవినాష్ . ఆ దొంగలముఠా నాయకుడు, అవినాష్ నిజాయితీకి సంతోషపడి, అతడిని మెచ్చుకున్నాడు. అంతేకాదు వంద రూపాయలు బహుమానం కూడా ఇచ్చి వెళ్లిపోయాడు.

తన అమ్మమ్మ నిజం చెప్పమని ఎందుకు చెప్పిందో అవినాష్ కి అర్థం అయ్యింది.నిజం చెప్పినవారికి ఎల్లవేళలా విజయమే లభిస్తుందని అవినాష్ బలంగా నమ్మాడు.

**అవధులు లేని ప్రేమానురాగాలతో**
**మీ వైవాహిక జీవితం ఆనందంగా**
**సాగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ**
**పవర్ ఆఫ్ ఆర్.టి.ఐ, చీఫ్ ఎడిటర్**

## కొమ్మోజు రమేష్, రాజ్యలక్ష్మి లకు

**వివాహ దినోత్సవ శుభాకాంక్షలు**

మీ
**శ్రీ పట్నాల సాయికుమార్, శ్రీమతి కవిత**
**ఎడిటర్ & పబ్లిషర్ పవర్ ఆఫ్ ఆర్ టి ఐ**



# HAPPY Wedding Anniversary

ఎన్ని సంవత్సరాలు గడిచినా చెదరని మీ అనుబంధం ఇలాగే ఉండాలని కోరుకుంటూ మీ దంపతులకు హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు...!

కుమారుడు: కార్తికేయన్
కుమార్తె : హాసిని
తమ్ముడు : సురేష్
మరదలు : స్వాతి
పిల్లలు : నాగరుతిక, రేష్మిక, కార్తికేయ

మామయ్య : వీరభద్రరావు
అత్తయ్య : ఈశ్వరమ్మ
పిన్ని : రాజేశ్వరి
చిన్నాన్న : సత్తిబాబు
తమ్ముళ్లు : భవాని శంకర్, గౌరీ శంకర్

తోడల్లుడు-1 గోపి, చిట్టి
పిల్లలు ప్రసాద్, చైతన్య
తోడల్లుడు-2 శ్రీనివాస్ శివ
పిల్లలు కళ్యాణి శ్రీదేవి, కార్తీక్


JAI
JAWAN
SR 24
NEWS
సరిలేరు
నీకెవ్వరు
M MURALI NAIK